RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 239 శుక్రవారం 28 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-


## రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా!




- రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ చురకలు
- రైతు బంధు సాయం నగదు అందినట్లు రుజువు అయితే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా
- ఏ గ్రామంలోనైనా 100 శాతం రైతు బంధు పూర్తయిందని నిరూపిస్తారా?
- గ్యారంటీల అమలుకు నగదు లేదా?

## నేను అనుకోని ఉంటే చంచల్‌గూడ జైలులో కేటీఆర్ !

- తాను ప్రతీకార రాజకీయాలు చేయదలిస్తే ఇప్పటికే కొందరు జైలులో ఉండేవారు
- రూ.500 జరిమానా వేసే కేసులో తనను జైలులో పెట్టి వేధించారు
- బీఆర్ఎస్ మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు రుణమాఫీ
- రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు




తాము కక్షపూరిత రాజకీయాలు చేయాలనుకుంటే కేటీఆర్ ఇప్పటికే చంచల్‌గూడ జైలులో ఉండేవారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీలో ఆయన బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చారు. అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 జరిమానా విధిస్తారని, డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీ మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారని గుర్తు చేశారు. రూ.500 జరిమానా వేసే కేసులో తనను జైలులో పెట్టి వేధించారని ఆరోపించారు. తన బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిలుపై వచ్చి వెళ్లానని గుర్తు చేసుకున్నారు.తాను కూడా అలా ప్రతీకార రాజకీయాలు చేయదలిస్తే ఇప్పటికే కొందరు జైలులో ఉండేవారని అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌కు జైలులో డబుల్‌బెడ్‌రూమ్ - మిగతా 2 లో

## భారతీయులకు షాక్.. భారీగా వీసా అపాయింట్‌మెంట్లు రద్దు

- తాజాగా భారీ సంఖ్యలో వీసా అపాయింట్‌మెంట్లను రద్దు
- అపాయింట్‌మెంట్లు అన్నీ 'బాట్స్' ద్వారా వచ్చినట్లు గుర్తింపు
- అమెరికాకు వ్యాపార, పర్యాటక, బీ1, బీ2, విద్యార్థి వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వేచి ఉండాలి




## ఇమ్మిగ్రేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం




- ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025
- భారతదేశ అభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తున్నాం
- 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్నది ప్రధాని లక్ష్యం
- ఇమ్మిగ్రేషన్ యొక్క స్కాన్ మరియు పరిమాణం రెండూ చాలా పెద్దవి

## కొత్త పంబన్ వంతెనను జాతికి అంకితం చేయనున్న మోదీ



- ఏప్రిల్ 6న రామనవమి సందర్భంగా ప్రధాని తమిళనాడులో పర్యటన
- ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్ట్ వంతెన
- సరికొత్తగా నిర్మించిన వంతెనపై కేవలం ఐదు నిమిషాల్లోనే
- కొత్తగా నిర్మించిన వంతెనపై విజయవంతంగా ట్రయల్స్

పంబన్ కొత్త రైల్వే వంతెన త్వరలోనే అందుబాటులోకి రానున్నది. ఏప్రిల్ 6న రామనవమి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటించనున్నదారు. ఈ సందర్భంగా వంతెనను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే వంతెనను ప్రారంభించి రామేశ్వరం రామనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. 2.5 కిలోమీటర్ల పొడవైన ఈ పంబన్ వంతెన.. భారత ప్రధాన భూభాగంతో రామేశ్వరం దీప్వాన్ని కలుపుతుంది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన వంతెనపై రైలు ప్రయాణిం చేందుకు 25 నుంచి 30 నిమిషాల - మిగతా 2 లో

## ఆ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలి

- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ
- గచ్చిబౌలి గ్రామంలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి
- ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవ వైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి
- సహజసిద్ధంగా ఏర్పడిన కొండలతో సహా పర్యావరణ, జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం చేకూర్చకుండా సంరక్షిస్తాం



గచ్చిబౌలి గ్రామంలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. అర్థిక వనరుల సమీకరణ పేరిట గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి వేలం ప్రక్రియను ఉపసంహరించుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుధీర్ఘ లేఖ రాశారు. ఆ భూమికి పక్కనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు ఇలా ఎవరికి కూడా ఆమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి పేర్కొన్నారు.వేలం వేయాలని నిర్ణయించిన ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవ వైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయని తెలిపారు. - మిగతా 2 లో

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ కొట్టివేసిన సీఐడీ కోర్టు




- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ
- ఇరువురి వాదనలు విన్న తర్వాత పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ
- కిడ్నాప్ కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

## తెలంగాణ జాతిపిత కేసీఆర్ బూతుపిత రేవంత్‌రెడ్డి




- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడట్లేదని ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్
- అప్పులపై ఎందుకు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని శాసన సభలో ఆగ్రహం
- బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY



# మొదటిపేజీ తరువాయి

## ఏప్రిల్ 6న రామేశ్వరానికి ప్రధాని



సమయం పట్టగా.. సరికొత్తగా నిర్మించిన వంతెనపై కేవలం ఐదు నిమిషాల్లోనే దూసుకెళ్లనున్నది.ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్టను వంతెనను రైల్వేశాఖ నిర్మించింది. పాత పంబన్ బ్రిడ్జి స్థానంలో అందుబాటులోకి రానున్నది. పాత వంతెన 1914లో నిర్మించారు. ఈ వంతెన తప్పుపట్టి శిథిలావస్థకు చేరడంతో 2022లో మూసివేశారు. రైలు వికాస్ నిగమ్ లిమిటెడ్ రూ.535 కోట్ల వ్యయంతో నిర్మించింది. గతేడాది నవంబర్లో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే వంతెన పూర్తయ్యిందని.. త్వరలోనే అందుబాటులోకి రానుందంటూ సమాచారం అందించారు. 1914లో నిర్మించిన పంబన్ వంతెన 104 సంవత్సరాలు రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించిందని.. తుప్పుపట్టడం కారణంగా రాకపోకలు నిలిచిపోయాయన్నారు. దాని సమీపంలోనే కొత్త పంబన్ వంతెనను నిర్మించామన్నారు. వేగంతో పాటు సరికొత్త టెక్నాలజీని వినియోగించి వంతెనను నిర్మించామన్నారు.కొత్తగా నిర్మించిన వంతెనపై ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. రైల్వే సేఫ్టీ కమిషనర్ వంతెనపై 75 కిలోమీటర్ల వేగంతో రైలు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని ఆర్వీఎన్ఎల్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. కొత్త వంతెనకు తుప్పు సమస్య రాకుండా మూడు పొరల పాలీసిలోక్సేన్ పెయింట్ వేశారు. దాంతో దాదాపు 58 సంవత్సరాల వరకు తుప్పు ముప్పు ఉండదు. చిన్న చిన్న మరమ్మతులు చేస్తే వందేళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సముద్రంలో వేసిన దిమ్మెలకు ఇబ్బంది కలుగకుండా కేసింగ్ విధానంలో ఐరన్ చట్రాలతో కాంక్రీట్ వేశారు. వర్టికల్ లిఫ్ట్ బ్రిడ్జిలో ఒక బోల్టును వాడకపోడం విశేషం. వెల్డింగ్తోనే నే జోడించారు. వంతెన మొత్తాన్ని స్కాడా సెన్సర్లతో లింక్ చేయగా.. గంటకు 58 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తే స్కాడా సెన్సార్లు ఆటోమేటిక్గా వంతెనను మూసివేస్తాయి. మత్స్యకారుల పడవలు, నేవీ, పోర్టుల నుంచి వచ్చే ఓడలు వంతెనను దాటాల్సి వచ్చిన సమయంలో సిబ్బంది దిమ్మెల వద్ద ఏర్పాటు చేసిన గదుల్లోకి వెళ్లి రిమోట్ ద్వారా వంతెన లిఫ్టిని ఆపరేట్ చేస్తుంటారు.

## భారతీయులకు షాక్.. భారీగా వీసా అపాయింట్‌మెంట్లు రద్దు

భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం భారతీయులకు షాకిచ్చింది. తాజాగా భారీ సంఖ్యలో వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో భారీ లోపాన్ని గుర్తించినట్లు దౌత్య కార్యాలయం వెల్లడించింది. ఈ కారణంగా ఏకంగా 2 వేల యూఎస్ వీసీ దరఖాస్తులను రద్దు చేసినట్లు ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో వీటిని రద్దు చేసినట్లు తెలిపింది. ఈ అపాయింట్‌మెంట్లు అన్నీ 'బాట్స్' ద్వారా వచ్చినట్లు గుర్తించినట్లు పేర్కొంది.'బాట్స్ చేసిన 2 వేల వీసా అపాయింట్‌మెంట్లను భారత్‌లోని కాన్సులర్ టీం రద్దు చేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలను ప్రభావితం చేసే ఏజెంట్లు, ఫిక్సర్లను ఏమాత్రం సహించేది లేదు. ఈ అపాయింట్‌మెంట్లను రద్దు చేయడంతో పాటు.. ఆయా సంబంధిత ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను కూడా సస్పెండ్ చేస్తున్నాం' అని దౌత్య కార్యాలయం తన ఎక్స్ పోస్టులో పేర్కొంది.అమెరికాకు వ్యాపార, పర్యాటక, బీ1, బీ2, విద్యార్థి వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వేచి ఉండాల్సిన వస్తుందన్న విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా వీసా అప్లై చేసుకుంటే ఏండ్ల తరబడి వేచి చూడాల్సి ఉంటుంది. అయితే ఏజెంట్లను డబ్బు చెల్లిస్తే కేవలం నెల రోజుల్లోనే అపాయింట్‌మెంట్లు దొరుకుతాయి. ఇది చాలా కాలంగా జరుగుతున్నదే. ఏజెంట్లు కొన్నిరకాల ప్రత్యేకమైన బాట్స్‌ను ఉపయోగించి అపాయింట్‌మెంట్ స్లాట్లను బ్లాక్ చేస్తుంటారు. దీంతో వ్యక్తిగతంగా వీసాలకు అపాయింట్‌మెంట్లు చేసుకున్న వారు కూడా సుదీర్ఘ కాలం వేచి ఉండలేక ఏజెంట్లకు డబ్బులు చెల్లించి ఈ తరహాలో అపాయింట్‌మెంట్లు పొందుతుంటారు. దీని కోసం ఒక్కో వీసా దరఖాస్తుకి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకూ ఏజెంట్లు వసూలు చేస్తుంటారు.కాగా, 2023-24 (అక్టోబర్ 2023 %-% సెప్టెంబర్ 2024) ఆర్థిక సంవత్సరంలో %ఖూ ఖీ%-1 విద్యార్థి వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. వాటిలో 2.79 లక్షలు (41 శాతం) తిరస్కరించబడ్డాయి. గతేడాది 6.99 లక్షల దరఖాస్తులు రాగా 36 శాతం తిరస్కరణకు గురయ్యాయి. ఇక 2014లో వీసాల తిరస్కరణ రేటు 15 శాతంగా ఉండేది. ఇప్పుడు అది దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఈ కారణంగా యూఎస్ యూనివర్సిటీల్లో చదువాలనుకునే విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపింది.

## ఇమ్మిగ్రేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

పార్లమెంట్ బడ్జెట్ రెండో దశ సమావేశాలు కొనసాగుతున్నాయి. కాగా, ఈరోజు ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. చొరబాట్లు, అక్రమ వలసలను అరికట్టాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ బిల్లు ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.భారతదేశ అభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తున్నామని హోం మంత్రి లోక్‌సభలో అన్నారు. విద్య, వ్యాపారం, పరిశోధనల కోసం దేశానికి వచ్చేవారిని స్వాగతిస్తున్నాం. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశాం అని పేర్కొన్నారు.ఇమ్మిగ్రేషన్ అనేది ప్రత్యేక అంశం కాదు.. దేశంలోని అనేక అంశాలు దీనికి సంబంధించినవి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దుల్లోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు ప్రమాదం కలిగించే వ్యక్తులపై కూడా నిఘా ఉంచుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.10 ఏళ్లలో మన ఆర్థిక వ్యవస్థ 11వ ర్యాంకు నుంచి 5వ స్థానానికి చేరుకుందని.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారత్ ఉజ్వలమైన ప్రదేశంగా ఎదిగిందని.. భారత్ తయారీ కేంద్రంగా మారనుందని, అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడికి రావడం చాలా సహజమని అమిత్ షా అన్నారు.మా ఇమ్మిగ్రేషన్ యొక్క స్కాన్ మరియు పరిమాణం రెండూ చాలా పెద్దవి. దీనితో పాటు, ఆశ్రయం పొందుతున్న వారి సంఖ్య, వారి శాశ్వత నివాసం, దేశాన్ని సురక్షితంగా మార్చడం కూడా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో భారతీయ వ్యవస్థకు తోడ్పడటానికి వచ్చేవారు, వ్యాపారం, విద్య కోసం వచ్చేవారు, అలాంటి వారందరికీ వారు రోహింగ్యా అయినా బంగ్లాదేశీ అయినా స్వాగతం. ప్రజలు అపరిశుభ్రతను వ్యాప్తి చేయడానికి ఇక్కడకు వస్తే.. అలాంటి వ్యక్తులతో స్నేహపూర్వకంగా వ్యవహరించలేమన్నారు.ఈ బిల్లు పాస్‌పోర్ట్, వీసా, రిజిస్ట్రేషన్, భారతదేశంలోకి ప్రవేశించడానికి. దేశం నుంచి నిష్క్రమించడానికి విదేశీయుల నియంత్రణకు సంబంధించినది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత, ఇమ్మిగ్రేషన్, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీని వల్ల దేశం అక్రమ చొరబాటుదారుల నుండి విముక్తి పొందుతుంది. ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వ నాలుగు చట్టాలు రద్దు చేయబడతాయి. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, ఇమ్మిగ్రేషన్ చట్టం 2000 ఉన్నాయి.

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ కొట్టివేసిన సీఐడీ కోర్టు

వైఎస్సార్సీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌ను విజయవాడ సీఐడీ కోర్టు కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో వంశీ బెయిల్ పిటిషన్ పై ఇటీవల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఇవాళ బెయిల్ పిటీషన్?ను కొట్టేస్తూ ఆదేశాలు జారీ చేసింది. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురి బెయిల్ పిటిషన్?లు సైతం న్యాయస్థానం డిస్మిస్ చేసింది.గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వంశీ ఆదేశాలతోనే జరిగిందని సీఐడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ ఘటనలో వంశీ కీలక మైన వ్యక్తి, అలాగే ఈ కేసులో ముఖ్యమైన నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. వంశీకి బెయిల్ మంజూరు చేస్తే సాక్షులపై ప్రభావం పడుతుందని వాదనలు వినిపించారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడైన సత్యవర్ధన్?ను కిడ్నాప్ చేసిన ఘటనను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.మరోవైపు వంశీపై రాజకీయ కక్షతో కేసు నమోదు చేశారని వంశీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ ఘటనకు వంశీకి సంబంధం లేదన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరువైపులా వాదనలు పరిగణలోకి తీసుకున్న సీఐడీ కోర్టు వంశీ బెయిల్ పిటీషన్?ను డిస్మిస్ చేసింది.

**కిడ్నాప్ కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు**

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు రంగాతోపాటు మరో నిందితుడు ప్రశాంత్?కు విజయవాడ సీఐడీ కోర్టు బుధవారం రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. విజయవాడ జీజీహెచ్?లో రంగాకు వైద్యపరీక్షలు అనంతరం సీఐడీ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. నిందితులు రంగా, ప్రశాంత్?కు ఏప్రిల్ 9 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. రంగాను విజయవాడ జిల్లా జైలుకు సీఐడీ అధికారులు తరలించారు.గన్నవరం టీడీపీ కార్యాలయంపై 2023 ఫిబ్రవరి 20న జరిగిన దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ముఖ్య అనుచరుడుగా ఓలుపల్లి మోహనరంగా ఉన్నారు. రాజమహేంద్రవరం పోలీసులు మంగళవారం స్థానికంగా అతన్ని అదుపులోకి తీసుకొని గన్నవరం, సీఐడీ పోలీసులకు అప్పగించారు. నిందితుడిని తొలుత గన్నవరం ఠాణాకు, తర్వాత విజయవాడ సీఐడీ కార్యాలయానికి తరలించారు. బుధవారం విజయవాడలోని సీఐడీ కోర్టులో హాజరుపర్చారు.

# ఆ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలి

మొదటిపేజీ తరువాయి



ఇందులో 734 వృక్షజాతులు, 220 పక్షి జాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్య భరితమైన జీవజాతులు ఉన్నాయని ఆ లేఖలో కిషన్ రెడ్డి వివరించారు.ప్రభుత్వ భూముల అమ్మకంపై గతంలో మీరు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు కట్టుబడి ఉంటారని, సహజసిద్ధంగా ఏర్పడిన కొండలతో సహా పర్యావరణ, జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం చేకూర్చకుండా సంరక్షిస్తారని ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని మనవి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా!


మొదటిపేజీ తరువాయి



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడి వేడిగా జరుగుతున్నాయి. ఆ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు.సిరిసిల్ల, కొడంగల్.. ఏ నియోజకవర్గానికైనా వెళ్దామంటూ ఛాయస్ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ వదిలేశారు. ఏ గ్రామంలోనైనా 100 శాతం రైతు బంధు పూర్తయిందని నిరూపిస్తారా? అంటూ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. నిరూపిస్తే రాజకీయల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ స్పష్టం చేశారు రైతుబంధు ఆపిందే కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పైగా తమపై ఆరోపణలు గుప్పిస్తున్నారంటూ అధికార పక్ష నేతలపై మండిపడ్డారు. అప్పులు పుట్టడం లేదంటూనే భారీగా అప్పులు చేస్తున్నారంటూ రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ చురకలంటించారు. కొత్త టెండర్లకు డబ్బులున్నాయి కానీ.. గ్యారంటీల అమలుకు మాత్రం నగదు లేదా? అని రేవంత్ ప్రభుత్వాన్ని సభ సాక్షిగా నిలదీశారు.రేవంత్ రెడ్డి ఎందుకు జైలుకు వెళ్లారని కేటీఆర్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంపై డ్రోన్ ఎగరేస్తే ఊరుకుంటారా? అని సందేహం వ్యక్తం చేశారు. కుటుంబాలు మీకే ఉంటాయా? మాకు ఉండవా? అని ప్రభుత్వంలోని పెద్దలను కేటీఆర్ నిలదీశారు. ఒకరిని జైలుకు పంపే అధికారం ముఖ్యమంత్రికి ఉండదని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. నేరాలు నిర్ధారించేది, జైలుకు పంపేది కోర్టులు మాత్రమేని ఈ సందర్భంగా కేటీఆర్ సభలో స్పష్టం చేశారు. ఓ వైపు కక్ష సాధింపులు లేవంటున్నారు.అయినా తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పలు పథకాలను ఎందుకు ఆపారని ప్రభుత్వాన్ని బల్లగుద్ది మరి కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజలు వీళ్లను గోల్డ్ అనుకున్నారని.. కానీ వీళ్లు రోల్డ్ గోల్డ్ అంటూ కాంగ్రెస్ నేతలను కేటీఆర్ వ్యంగ్యాంగా విమర్శించారు. ఫార్మా సిటీపై ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.రైతులకు పెట్టుబడి సాయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా రైతులం దరికి పెట్టుబడి సాయం చేశామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఈ సాయం అందరికి అందలేదంటూ ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో కానీ.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో కానీ పర్యటిద్దాం. ఈ రెండు నియోజకవర్గాల్లో రైతులకు రైతు బంధు సాయం నగదు అందినట్లు రుజువు అయితే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.ఎన్నికల సందర్భంగా పలు హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని అమలు చేయడం లేదంటూ అధికార కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అన్ని పథకాలు వల్ల ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు. అలాగే గత బీ ఆర్ఎస్ పాలనలో రూ. లక్షల కోట్లు అప్పులు చేశారని ఆరోపి ంచా రు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో స్పం దించారు.ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# నేను అనుకోని ఉంటే చంచల్‌గూడ జైలులో కేటీఆర్ !

మొదటిపేజీ తరువాయి



ఇల్లు కట్టించి ఇస్తానని అన్నానని గుర్తు చేశారు. కానీ అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్ష రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని, కేటీఆర్, కేసీఆర్‌ను జైలులో వేయాలని చాలామంది మమ్మల్ని అడుగుతున్నారని అన్నారు.

**రూ.7625 కోట్లు తాము చెల్లించాం :** బీఆర్ఎస్ మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు రుణమాఫీ చేసిందని, తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారని, రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదని సీఎం ఆరోపించారు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్ల రుణమాఫీ చేశారని, నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8500 కోట్లు పైగా అయ్యిందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఆర్నెళ్లలోనే రూ.26 వేల కోట్లు రుణమాఫీ చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకుని రైతుబంధు కూడా వేయలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎగవేసిన రైతుబంధు రూ.7625 కోట్లు తాము చెల్లించామని అన్నారు.వరి వేస్తే ఉరే అని స్వయంగా సీఎం బెదిరించారని, తాము మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33 వేల కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం పదేళ్లలో చేయని పనులు మేం పది నెలల్లో చేశామని పేర్కొన్నారు. వడగళ్ల వానతో పంట నష్టం జరిగితే గత ప్రభుత్వం ఏనాడు పరిహారం చెల్లించలేదని, వడగళ్ల వానతో పంట నష్టం జరిగితే గత ప్రభుత్వం ఏనాడు పరిహారం చెల్లించలేదని ఆరోపించారు.

**57,946 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం :** 2014లో తెలంగాణ ఏర్పడిన రోజు రాష్ట్ర అప్పు రూ.72 వేల కోట్లని, కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేలో కోట్ల అప్పని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో ఎఫ్ఆర్బీఎం అప్పులే రూ.3.50 లక్షల కోట్లు దాటిందని, తమకు అధికారం అప్పగించేనాటికి ఉన్న అప్పు రూ.6.69 లక్షల కోట్లని తెలిపారు. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారని, కేసీఆర్ దిగిపోయే నాటికి అన్ని అప్పులు కలిపితే రూ.8.19 లక్షల కోట్ల అప్పు ఉందని అన్నారు.తాము 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేశామని, కొత్తగా చేసిన అప్పులో రూ.1.53 లక్షల కోట్లు పాత అప్పులకే చెల్లించామని చెప్పారు. కూలిపోయిన కాళేశ్వరానికి కూడా రూ.5వేల కోట్లకు పైగా చెల్లించామని, గత ప్రభుత్వం చేసిన అప్పుల చెల్లింపులకే వచ్చే ఐదేళ్లలో రూ.6 లక్షల కోట్ల అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. నోటిఫికేషన్లు వేయటం, కేసులు వేసిన నియామకాలు నిలిపివేయటం గత ప్రభుత్వం చేసిన పని అని, ఈ ప్రభుత్వం 15 నెలల్లోనే 25 శాఖల్లో 57,946 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.

**మేడిగడ్డ మూడేళ్లకే కూలింది :** గత సీఎం డాక్టర్, ఇంజినీర్, డిజైనర్ తానే అంటూ కాళేశ్వరం కట్టారని ఎద్దేవా చేశారు. సీనియర్లు ఇంజినీర్లు చెప్తే కూడా వినకుండా మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించారని, ఇంజినీర్లు చెప్తే వినకుండా నిర్మించిన మేడిగడ్డ మూడేళ్లకే కూలిందని, ఏడో వింత అని గొప్పగా చెప్పుకుంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయిందని అన్నారు. ఇప్పుడు నీళ్లు నిలిపితే మొత్తానికే కూలుతుందని జాతీయ డ్యామ్ సేఫ్టీ నిపుణులు చెప్తున్నారని తెలిపారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే రాష్ట్రంలో వరి దిగుబడి పెరిగిందని కొనియాడారు. కాంగ్రెస్ ఘనతలను బీఆఎర్ఎస్ ఘనతగా చెప్పుకోవటం సిగ్గుచేటని వెల్లడించారు.పరిహారం పెంచాలని మాత్రమే ధర్నాలు చేశా : మల్లన్నసాగర్ కింద రైతులు ఆందోళన చేయలేదా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారని ఆరోపించారు. ప్రాజెక్టుల వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ వేద్దామా? అని నిలదీశారు. కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసింది నిరూపిస్తానని, ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకుని కేసీఆర్, వాళ్ల బంధువుల భూములు తప్పించారని ఆరోపించారు. తాను భూసేకరణను వ్యతిరేకించలేదని, పరిహారం పెంచాలని మాత్రమే ధర్నాలు చేశానని గుర్తు చేశారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారని, రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని, కమీషన్ల కోసం రూ.లక్ష కోట్ల నిధులతో కాళేశ్వరం చేపట్టారని అన్నారు.

**పెద్దాయనను నాలుగు కాలాలు బతకనీయండి :** కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారని, కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. మూసీని పునరుద్ధరించాలా వద్దా? విపక్షాలు చెప్పాలని, మెట్రోరైలు విస్తరించాలా వద్దా చెప్పాలని, ఆర్ఆర్ఆర్‌కు రేడియల్ రోడ్లు నిర్మించాలా వద్దా చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ స్కూల్‌లో చదివిన వ్యక్తి సీఎం అయితే ఓర్వలేక పోతున్నారని, నాలుగు ఇంగ్లీష్ ముక్కలు ఎక్కువ వచ్చినంత మాత్రాన గొప్ప కాదని అన్నారు. పెద్దాయన కుర్చీ కోసం మీలో మీరే కొట్లాడవద్దని అన్నారు. పెద్దాయనను ఖతం చేసి ఆయన కుర్చీలో కూర్చుందామని చూడొద్దని, పెద్దాయనను నాలుగు కాలాలు బతకనీయండని తెలిపారు."మేం కక్షపూరిత రాజకీయాలు చేయాలనుకుంటే కేటీఆర్ ఇప్పటికే.. చంచల్‌గూడ జైలులో ఉండేవారు. అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 జరిమానా విధిస్తారు. డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీ మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారు. రూ.500 జరిమానా వేసే కేసులో జైలులో పెట్టి వేధించారు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిలుపై వచ్చి వెళ్లాను. కేటీఆర్, కేసీఆర్‌ను జైలులో వేయాలని చాలామంది మమ్మల్ని అడుగుతున్నారు".

# తెలంగాణ జాతిపిత కేసీఆర్



ఎవరేమన్నా తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, తెలంగాణ బూతుపిత రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ అభివర్ణించారు అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటు అనేది 1952 నుంచి కొనసాగుతూ వస్తోందని అన్నారు. చివరగా 2001లో నాటి ఎన్డీయే ప్రభుత్వం 3 రాష్ట్రాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఝార?ండ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ రెండున్నర దశాబ్దాల్లో ఇంకా బాలారిష్టాలు అధిగమించలేదని, ఇటీవలే సెక్రటేరియట్, అసెంబ్లీలు కట్టుకున్నారని తెలిపారు.అగ్రగామిగా తెలంగాణ నిలబడింది : ఏర్పడిన మొట్టమొదటి దశాబ్ద కాలంలోనే మెరుపు వేగంతో దూసుకెళ్లింది మన తెలంగాణే అని, స్వల్ప సమయంలో ఇంత ప్రగతి సాధించడం మనందరికి గర్వకారణమని వెల్లడించారు. గత పదేళ్లలో అభివృద్ధి పథంలో మెరుపు వేగాన్ని ఆవిష్కరించి తెలంగాణను అగ్రగామిగా కేసీఆర్ నిలబెట్టారని కొనియాడారు. పరిపాలనలో కొత్త ఒరవడిని, ప్రణాళికల రూపకల్పనలో సరికొత్త పంథాను అనుసరించామని, 2014 నుంచి 2022 వరకు వృద్ధి రేటు తీసుకుంటే 17.57 శాతంతో అగ్రగామిగా తెలంగాణ నిలబడిందని వివరించారు.తెలంగాణ పథకాలను కేంద్రం అనుకరిస్తోంది : తెలంగాణకు మేలు జరగాలని, తెలంగాణ ప్రజలు బాగుండాలని, అధికారంలో ఏ పార్టీ ఉన్నా రాష్ట్రం బాగుండాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. పదవులు శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ పథకాలను కేంద్రం అనుకరిస్తోందని, తమకు జరిగిన అన్యాయంపై డిప్యూటీ సీఎం మాట్లాడకపోవడం బాధేసిందని అన్నారు.మేము కూడా మద్దతిస్తాం : పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని విమర్శించారని గుర్తు చేశారు. తమకు వచ్చిందే సున్నానే మరి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నా కాదా అని నిలదీశారు. పసుపు బోర్డు ప్రకటించి ఆ బోర్డుకు నిధులు కేటాయించలేదని ఆరోపించారు. కొట్లాడకపోతే కేంద్రం నిధులు కూడా ఇవ్వదని, పోరాడాల్సిందేనని చెప్పారు. కేంద్రంతో గట్టిగా మాట్లాడేందుకు తాము కూడా మద్దతిస్తామని అన్నారు.రేవంత్‌రెడ్డి ఏం సాధించారు : సత్సంబంధాలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ప్రతి పనిలో గత ప్రభుత్వమని తమని విమర్శిస్తున్నవారు కేంద్రంపై ఎందుకు మాట్లాడలేకపోతున్నారని నిలదీశారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాలకు కేంద్రం ఒక్క రూపాయైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని, కుంభమేళాకు కేంద్రం నిధులు ఇస్తుందని, సమ్మక సారలమ్మ జాతరకు ఎందుకు నిధులు ఇవ్వరని, మనం అడగకపోతే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. తెలంగాణ1 ట్రిలియల్ ఎకానిమీ కావాలంటే ప్రస్తుత ధరల ప్రకారం 35 ఏళ్లు పడుతుందని, పీఎం రెండు కోట్ల ఉద్యోగాలు, సీఎం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తమన్నారని గుర్తు చేశారు. పీఎం, సీఎం పచ్చి అబద్ధాలు చెప్తున్నారని, కేంద్రంతో సఖ్యత వల్ల రేవంత్‌రెడ్డి ఏం సాధించారని నిలదీశారు.అప్పులపై ఎందుకు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆర్థిక వ్యవస్థ గురించి ఎవరికీ పెద్ద అవగాహన లేదని, 10 ఏళ్ల తర్వాత సకల సౌకర్యాలతో రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పామని అన్నారు.తెలంగాణపై ఉన్నది సవతితల్లి ప్రేమ మాత్రమే : అద్దెలు చెల్లించకపోవడంతో గురుకుల భవనాలకు తాళాలు వేస్తున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే మేం కూడా చెల్లించాని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం కొత్తగా ఇచ్చింది 11 వేల ఉద్యోగాలు మాత్రమేనని, తాము పరీక్షలు నిర్వహించిన వాటికే వీళ్లు నియామకపత్రాలు ఇచ్చారని అన్నారు. గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తామన్నారని, ఇప్పటికీ చేయలేదని, కోటి మంది మహిళలకు రూ.2500 చొప్పున ఇస్తామన్నారని, ఇవ్వలేదని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మీ కింద తులం బంగారం కోసం ఎదురుచూస్తున్నారని, దళితబంధు, గిరిజనబంధు కింద రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్నారని ఇవ్వాలని కోరారు. రెండు ఢిల్లీ పార్టీలకు తెలంగాణపై ఉన్నది సవతితల్లి ప్రేమ మాత్రమేనని తెలిపారు."కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడట్లేదు?. ప్రతి పనిలో గత ప్రభుత్వమని మమ్మల్ని విమర్శిస్తున్నవారు కేంద్రంపై ఎందుకు మాట్లాడలేకపోతున్నారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాలకు కేంద్రం ఒక్క రూపాయైనా ఇచ్చిందా?. సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి. కుంభమేళాకు కేంద్రం నిధులు ఇస్తుంది. సమ్మక సారలమ్మ జాతరకు ఎందుకు నిధులు ఇవ్వరు. మనం అడగకపోతే కేంద్రం నిధులు ఇవ్వదు. కొట్లాడకపోతే కేంద్రం నిధులు కూడా ఇవ్వదు. పోరాడాల్సిందే. కేంద్రంతో గట్టిగా మాట్లాడేందుకు మేము కూడా మద్దతిస్తాం.

# జిడిఆర్ హై స్కూల్ లో రంగోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో జిడిఆర్ హై స్కూల్ లో ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సావిత మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 3న రంగోత్సవ కాంపిటీషన్ లో 69 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఎంచుకున్న కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్. ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ వారు నిర్వహించారని అన్నారు. విద్యార్థులు వేసిన వేసిన ప్రతిభను గుర్తించి మా జి డి ఆర్ స్కూల్ నుండి 69 విద్యార్థుల్లో బెస్ట్ 7 విద్యార్థులు గెలుపొందారు. వారిలో 8 వ తరగతి తవుడ అక్షర శ్రీ హ్యాండ్ రైటింగ్ లో ట్రోఫీ విత్ ల్యాప్ టాప్ ఫస్ట్ ప్రైజ్, 1 వ తరగతి గూడూరి రుత్విక్ కలర్ కాంపిటీషన్ లో ట్రోఫీ విత్ మల్టీ కలర్స్ ఎల్ సి డి రైటింగ్ ప్యాడు సెకండ్ ప్రైజ్, 6వ తరగతి కే. మనోజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ త్రాడ్, 2వ తరగతి ఏ. వరుణ్ తేజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ ఫోర్త్, యూకేజీ యు. నోమిక ట్రోఫీ విత్ జి శపెడ్ ఎల్ఈడి ల్యాంప్ ఫిఫ్త్, 4వ తరగతి ఎన్. శ్రీహన్ ది ఎస్తెటిక్ పెర్ఫార్మర్ అవార్డ్ పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ సిక్స్ ప్రైజ్ వీరందరూ కలర్ కాంపిటీషన్లో, 8వ తరగతి బి ప్రసన్న స్కెచ్చింగ్ లో ద క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డ్స్ తో పాటు హెచ్ డి డిజిటల్ కెమెరా విత్ మెడల్ అందుకున్నారు. మిగతా విద్యార్థులకు స్పెక్టాకులర్ పెర్ఫార్మర్ అవార్డ్ అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగున్న ప్రతిభను బయటికి తీయడానికి ఇది చక్కటి వేదిక అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాల యజమాన్యానికి, టీచర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగున్న ప్రతిభ కళా నైపుణ్యాలను గుర్తించి వారినీ ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటివి చాలా ఉపయోగపడి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

**అంతగా ప్రాధాన్యత లేని వర్గాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి ఓబీసీ లేకపోవడం శోచనీయం**

**పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 27 :** కేంద్రంలో ఓ బి సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సభలో ప్రసంగిస్తూ 58 కేంద్ర మంత్రిత్వ శాఖల తోపాటు ప్రభుత్వంలో 93 విభాగాలు ఉన్నప్పటికీ నేటికీ క్షేత్ర స్థాయిలో ఓబిసి ల కు సంక్షేమ అభివృద్ధిని నోచుకోవడం లేదని, ప్రత్యేక విభాగం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టి ,మైనారిటీ,మహిళలు వంటి అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయి అని , క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు ఇతర తక్కువ ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నట్లు గుర్తు చేశారు.ఇటీవల మత్స్యకార , సహకార శాఖను ఏర్పాటు చేశారని , జనాభాలో 56 శాతం ఉన్న బీసీ ల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సమర్థనీయం కాదు అన్నారు.కేంద్ర స్థాయిలో ఉపాధి , విద్య స్థానిక సంస్థల ఎన్నికలలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయి అని వివరించారు. జాతీయ స్థాయిలో బిసి కమిషన్ , బిసి కార్పొరేషన్ ఉన్నప్పటికీ ఇటీవల బిసి పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పడింది. రిజర్వేషన్లు , ఇతర సమస్యలపై అనేక చట్టపరమైన వివాదాలు ఉన్నాయి అన్నారు. రిజర్వేషన్లకు సంబంధించి అనేక సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయి అని పేర్కొన్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల సబ్సిడీ రుణ పథకాలు, అనేక రాష్ట్రాలు అందిస్తున్న పథకాలు బీసీల అభివృద్ధి కోసం ఉద్దేశించిన వివిధ పథకాలు కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం కోసం పర్యవేక్షణ అవసరం ఉందని సూచించారు.జంక్షన్ లో ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం అత్యవసరంగా అభిప్రాయపడ్డారు.అప్పుడు మాత్రమే ఈ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధను సులభతరం అవుతుంది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను అందించాలి అని రాష్ట్రాలను పర్యవేక్షించడానికి సమన్వయం చేయడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల కోసం ప్రత్యేక శాఖను కలిగి ఉన్నందున, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీల ల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం ఎంతైనా ఉంది అని మాట్లాడారు.బీసీలకు సంబంధించిన అనేక సమస్యలు వారి రిజర్వేషన్లు నేడు వెలుగులోకి వస్తున్నాయి అని ఈ పరిస్థితులలో, గత కొన్ని దశాబ్దాలుగా ఆలస్యంగా ఉన్న ప్రత్యేక శ్రద్ధతో వేగవంతమైన అభివృద్ధి కోసం ఆయా వర్గాల అభివృద్ధి , అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఒక శాఖను ఏర్పాటు చేయాలి అవసరం ఉందని నొక్కి చెప్పారు.

# మానుకోట జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన తోట సుభాష్, టీం

**130 ఓట్లు ఆదిత్యంతో గెలిచిన తోట శుభాష్.**

**తెలంగాణా రాష్ట్రంలో చరిత్ర సృష్టించిన మానుకోట జిల్లా అసోసియేషన్ ఎలక్షన్ రాష్ట్రానికి వెన్నుముక.**

**జిల్లా వ్యాప్తంగా పోటా - పోటీ ఇరువర్గాలు ప్రచారం చేసినప్పటికీ తీవ్ర వ్యతిరేకతతో రమేష్ ప్యానెల్ ఓటమి పాలయింది.**




**తెలంగాణ సేన న్యూస్** : మహబూబాబాద్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక 27-03-2025 గురువారం రోజు ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఎలక్షన్ మహబూబాబాద్ జిల్లాలోని సాలార్ తండా సమీపంలో గల సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గల నూతన భవనంలో ఎన్నికలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సంబంధించి గౌరవ ముఖ్య అతిథులు ఎలక్షన్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్,ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి సారాధ్యంలో ఎలక్షన్ ఆఫీసర్స్ గా దేశబోయిన రామ్మూర్తి,కల్లూరి నాగేంద్ర చారి,కొలిపాక పుల్లారావు,యం డి నాసర్,పిట్టల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తుగా ఎలక్షన్స్ ప్రారంభం కావడంతో జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రాఫర్లు ఎన్నిక స్థలానికి చేరుకొని తమ తమ ఓటును హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల అనంతరం ఎన్నికల కమిటీ కోట్ల లెక్కింపు నిర్వహించగా,మహబూబాబాద్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మొత్తం సభ్యుల సంఖ్య 786 కాగా అందులో ఓటు హక్కును వినియోగించుకున్న వారి సంఖ్య 652 ఓట్లు ఇందులో ఇరు వర్గాలకు పోలైన ఓట్ల సంఖ్య వేరువేరుగా తోట సుభాష్ ఏనుగు గుర్తుకు(392),నీలం రమేష్ ఇల్లు గుర్తుకు (262) ,ఇరువురు 130 ఓట్ల మెజార్టీతో తోట సుభాష్ విజయం సాధించారు. అనంతరం జిల్లాలోని ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు,అనంతరం డీజే సౌండ్ సిస్టంతో డ్యాన్సులతో ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.

# జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గాన్ని డబుల్ రోడ్డు గా మార్చండి

**పోచంపల్లి - భువనగిరి సింగిల్ రోడ్డు ను వెడల్పుగా విస్తరించాలి**

**మండల, పట్టణంలో పేరుకపోయినా సమస్యలను పరిష్కరించాలి**

**మూసి జలాలతో జబ్బుల బారిన పడుతున్నామని,**

**గోదావరి నీళ్లు అందించాలి**

**తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 27 :** పోచంపల్లి నుంచి జిల్లా కేంద్రమైన భువనగిరి కి వెళ్లే మార్గాన్ని , డబుల్ రోడ్డు గా విస్తరించాలని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు.ప్రస్తుతం సింగిల్ రోడ్డు రేవణపల్లి నుంచి పెద్దరావులపల్లి వరకు గుంతల మయంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. వెంటనే డబల్ రోడ్డు గా మార్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.గురువారం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పేరుక పోయినా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్ద రావులపల్లి నుంచి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినారు.సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రానికి ఇరుకైన ప్రస్తుత రోడ్డు ను పెద్దరావులపల్లి రోడ్డు డబల్ రోడ్డుగా మారిస్తే జిల్లా కేంద్రానికి అవసరాల రీత్యా వెళ్లేవారికి 8 కిలోమీటర్లు దూర భారం తగ్గుతుందని, అంతేకాకుండా టోల్ ప్లాజా సమస్య తీరుతుంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఆ రోడ్డుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న సింగిల్ రోడ్డు గుంతలు ఏర్పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా 30 నుంచి 40 శాతం వరకు రైతులకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా కింద డబ్బులు రాలేదని వారందరికీ వెంటనే ఇవ్వాలని సూచించారు .ఇంకా ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు కూడా అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మండలం, పట్టణంలో మూసీ నీళ్ల ఆధారంగానే పంటలు పండిస్తున్నామని దీనితో అనేక రకాలైన ఇబ్బందులకు, జబ్బులకు రైతులు, ప్రజలు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాలను అందించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా లింక్ రోడ్ల సమస్య, అక్కడక్కడ మూసీ కాలువ లపై న బ్రిడ్జి ల నిర్మాణం ఇలాంటి సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. మండల పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రి గా మార్చి 24 గంటల వైద్యాన్ని అందించాలని, ఇంకా ఆయా గ్రామాల్లో నిర్మాణంలో లేని అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్యాలయాలను నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో మండలంలో పూర్తయిన డబల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు పంచాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇంచార్జ్ తహశీల్దార్ కు అందజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మాజీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ , పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నెలకంటి జంగయ్య, కల్కూరి బిక్షపతి, పత్తి బిక్షపతి, బోయినపల్లి పుష్పలత, బేతి కమలమ్మ, కోట అశోక్, సామ జంగారెడ్డి, నాయకులు కంజర్ల అశోక్, వారాల మల్లారెడ్డి, కోట రమేష్, ముద్దం సత్తయ్య, గుర్రం రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, రాజు, అనసూయ, మరి సోమయ్య, భూపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, గూని బిక్షపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ వాడకాన్ని తగ్గించి, పుస్తక పఠనాన్ని పెంచాలి

**అన్నా యూనివర్శిటీ ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ హెచ్.ఓ.డి. డా. కే. ఎలాంగో**




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** మొబైల్ వాడకాన్ని తగ్గించి, పుస్తక పఠనాన్ని పెంచాలని అన్నా యూనివర్శిటీ (చెన్నై) రిటైర్డ్ ప్రొఫెసర్, ఈ.ఎల్.టీ.ఏ.ఐ.చీఫ్ ఎగ్జ క్యూటివ్ డా. కే ఎలాంగో అన్నారు.గురువారం ప్రభుత్వ సిటీ కాలేజీ ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో 'ఇండియా రీడ్స్' అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసరు ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ హెచ్ఓడీ డా. ఆది రమేష్ బాబు, కన్వీనర్ (ఈ.హెచ్.సి.సి) డా. బీ కృష్ణ చంద్ర కీర్తి సెమినార్ ను నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ప్రొ. డా. కే.ఎలాంగో, గౌరవ అతిథిగా జరీనా హాజరయ్యారు.విద్యార్థులను ఉద్దేశించి డా. కే ఎలాంగో మాట్లాడాతూ.. ఇటీవల కాలంలో ఏఐ ప్రభావం రోజు రోజుకు పేరుగుతుందని, దీని వల్ల భవిష్యత్తులో మానవుల ఉద్యోగాలను వారి స్థానంలో రోబోలు ఎలా భర్తీ చేయాబోతున్నాయని విద్యార్థులకు వివరించారు. రోజు రోజుకు భోధన ఎలా సాగుతుందని, ఎలా భోధిస్తే, విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలరో చెప్పారు. ప్రస్తుత సమాజంలో అధిక శాతం యువకులు మొబైల్ కే అలవాటు పడ్డరని దాని వల్ల యువకులు భవిష్యత్తులో ఎంత నష్టపోతారో ఆలోచించాలన్నారు. మొబైల్ వాడకాన్ని తగ్గించి పుస్తక పఠనాన్ని ఎలా పెంచాలో పలు సూచనలు విద్యార్థులకు ఇచ్చారు. పుస్తకాలు, నవలలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని, పుస్తక పఠనం వల్ల ఆలోచన విధానం, ఊహాశక్తి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పుస్తక పఠనం విద్యార్థులకు ఎంత ముఖ్యమో, పఠనంలో ఎన్ని రకాలు ఉన్నాయో.. స్పష్టంగా చెప్పారు.వేగంగా చదవడం, నెమ్మదిగా చదవడం మధ్య వ్యత్యాసాల గురించి తెలిపారు. ప్రసంగం అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగం అధ్యాపకులు బీ. గిరిధర్, రాజ్ కమల్, షైనీ నెల్సన్, అనుష, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే అధికారి షేక్ రవూఫ్‌కు ఆత్మీయ వీడుకోలు




**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్, మార్చి 27 :** దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సహాయ కార్యదర్శి, సీనియర్ సెక్షన్ ఆఫీసర్ షేక్ రవూఫ్ పదవీ విరమణ సందర్భంగా ఆయనకు ఘనంగా ఆత్మీయ వీడుకోలు పలికారు. గురువారం సికింద్రాబాద్ రైల్ కళా రంగ్ ఆడిటోరియంలో జరిగిన వీడ్కోలు సభకు ఎంప్లాయిస్ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య, సహాయ కార్యదర్శి భరణి భాను ప్రసాద్, ప్రిన్సిపాల్ సీపీఓ సిద్ధార్థ్ కటి, హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ లోకేష్ వైష్ణోయి, ఏడీఆర్ఎం రహమాన్, ఐ ఏ ఎస్ అధికారి ధనుంజయ రెడ్డిలు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.ఒకవైపు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి, మరోవైపు ఉద్యోగులు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఎంప్లాయిస్ సంఘ్ లో కూడా సమర్థవంతంగా షేక్ రవూఫ్ అందించిన సేవలు మర్చిపోలేము అని వారు అన్నారు. వివిధ విభాగాలు, డివిజన్ ల నుంచి వచ్చిన కార్మిక సంఘం నాయకులు, సహోద్యోగులు షేక్ రవూఫ్ దంపతులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

# ఆస్తి పన్నులు 50 శాతం రాయితీ కల్పించిన బోర్డు సీఈవో మధుకర్ నాయక్

**బోర్డు సీఈఓ కు కృతజ్ఞతలు తెలిపిన జేఏసీ చైర్మన్ సతీష్ గుప్తా, సభ్యులు**



**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 27 :** రోడ్డు విస్తరణలో ఖాళీ అయిన వ్యాపార సముదాయాల ఆస్తి పన్ను లో రాయితీకి కంటోన్మెంట్ బోర్డు అధికారులు సానుకూలంగా స్పందించారు. దీంతో బాధితులు హర్షం ప్రకటించారు. రాజీవ్ రహదారి ప్రాపర్టీస్ ఓనర్స్ జెఎసి యాక్షన్ కమిటీ చైర్మన్ తేలుకుంట సతీష్ గుప్తా, సభ్యులు బోర్డు సీఈవో మధుకర్ నాయకుడు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులో భాగంగా రాజీవ్ రహదారి విస్తరణకు శంకుస్థాపనలు కావడంతో... ఈ మార్గంలో ఉన్న పలు దుకాణాలు పెద్ద ఎత్తున ఖాళీ అయ్యాయి. ఒకవైపు రోడ్డు విస్తరణ కుదించాలని పోరాడుతున్న ఆయా భవన యజమానులకు ఆస్తి పన్ను చెల్లింపు భాగంగా మారుతుంది. దుకాణాలు ఖాళీ అయి , కిరాయిలు లేనందున ఆస్తి పన్నులు రాయితీ కల్పించాలని బోర్డు అధికారులను కోరారు. ఈ సమస్యను విన్న బోర్డు సీఈవో మధుకర్ నాయక్ సానుకూలంగా స్పందించి 50 శాతం ఆస్తి పన్ను రాయితీ కల్పిస్తున్నట్టు ప్రకటించారు. ఆయా దుకాణాలు ఖాళీ అయినట్లుగా ధ్రువీకరణతో పాటు, పాత విద్యుత్ బిల్లు తాజా విద్యుత్ బిల్లు సమర్పించాలని సూచించారు. ఆస్తి పన్ను బకాయి లేని వారికే ఈ రాయితీ వర్తిస్తుందని బోడి సీఈవో మధుకర్ నాయక్ స్పష్టం చేశారు.

# పూర్వ విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయం



**తెలంగాణ సేన న్యూస్** : 1995-96పూర్వ విద్యార్థిని వనపర్తి నాగమణి ఇటీవలే క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది. చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన 1995-96బ్యాచ్ పూర్వవిద్యార్థులు వనపర్తి నాగమణి కుటుంబానికి 32500/- రూపాయలు గాడిపెల్లి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విజయకుమార్, నగేష్, పంజాలశురేష్, ఖాసీమ్ భాయ్, ఉపేందర్, కృష్ణప్రసాద్, జగదీశ్, రవీందర్, శివయ్య, రామచందర్, సంపత్, బీసుయాకన్న, మల్సూర్, బ్రహ్మం, పిల్లివీరన్న, తిరుపతయ్య, సుధాకర్, ఆంగోతు రమేష్, యాకుబ్, అశోక్, రాజిరెడ్డి,అడ్డగోడ లింగన్న, గందసిరిశ్రీను, కరుణాకర్, ఇస్మాయిల్,కుమార్, యాకుబ్అలీ,బొమ్మెరా నాగమణి, హైమావతి, భ్రమరాంబ, శోభ,సునిత శారద, మంజుల, ఉమ,కవిత,జానకి, స్వరూప,సునీత, సరోజన పాల్గోని గత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. అనంతరం వనపర్తి నాగమణికి సంతాపం తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**తెలంగాణ సేన న్యూస్** :మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మదవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా మండల స్థాయి లో నిర్వహించిన టాలేంట్ టేస్ట్ పరీక్షలు బిజెపి ఏం ఆర్ ఆర్ యువసెన అధ్వర్యంలో నిర్వహించగా బంగ్లా వెంకటపుర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి కుమ్మరి ప్రవళిక , ద్వితీయ బహుమతి కుమ్మరి శ్రీజ బహుమతులను మెదక్ ఎంపీ శ్రీ మదవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రావుకు అందజెసిన బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు , విజయ భారతి ,బిజెపి కుకునురుపల్లి,మొలుగు మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి,మణే శ్రీనివాస్, గజ్వేల్ మండల నాయకులు పంజాల కూమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కర్ణల శ్రీనివాస్, నరసింహ రెడ్డి,సాలురి శ్రీనివాస్,సాలురి సాయిరాం , అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యువజన సమైక్య నూతన కమిటీ




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 27 :** సమస్యల పరిష్కరించడం కోసం నిరంతరం పోరాటాలు తప్పవని ఏఐవైఎఫ్ అఖిలభారత యువజన సమైక్య నాయకులు అన్నారు.యువజన సమైక్య (ఏఐవైఎఫ్) మోటకొండూర్ 3 వ మండల మహాసభ మండల అధ్యక్షులు బీరకాయల మధు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిలుగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్,పేరబొయిన మహేందర్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా ఆలేటి బాలరాజ్, అధ్యక్షులుగా బీరకాయల మధు,ఉపాధ్యక్షులుగా గట్టి పాముల సునీల్, మారబోయిన దేవరాజ్, ప్రధాన కార్యదర్శిగా బోలగాని అశోక్, సహాయ కార్యదర్శిలుగా మంచాల మచ్చ గిరి, ఇందిరియాల రేవతి, కోశాధికారిగా గట్టి కొప్పుల శ్రీకాంత్, గంధ మల్ల రాకేష్, బీరకాయల గణేష్, తోపాటు 21 మంది కౌన్సిల్, 9 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగని మాణిక్యం, నల్ల రాములు, బోగారం పాండు, సాయికుమార్, శ్రీనివాస్, రమేష్, వినయ్ కుమార్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి

**సీఎం తో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు**

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుదుదుల నగేష్ సారధ్యంలో లో వినతి పత్రం**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 27 :** తమ సమస్యలను పరిష్కరించాలి అంటూ, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.ఆలేరు మాజీ ఎంఎల్ఏ డాక్టర్ కుదుదుల నగేష్ సారధ్యంలో, వినతి పత్రం సమర్పించారు. శాసనమండలిలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలను వివరించారు.మాజీ మంత్రులు రాజేశం గౌడ్, సుద్దాల దేవయ్య, నేరెళ్ల ఆంజనేయులు , మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ కుదుదల నగేష్, డాక్టర్ లింగయ్య, సత్యనారాయణ గౌడ్, చాడ వెంకటరెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 28 - 03 - 2025

# మహబూబ్ నగర్‌లో ఐఐఐటి ఏర్పాటు చేయండి



పార్లమెంట్ (లోకసభ) జీరో అవర్ లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ అరుణ
పాలమూరు అభివృద్ధిపై ఎంపీ అరుణ స్పెషల్ ఫోకస్
కేంద్రం ద్వారా రావాల్సిన అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి
గురువారం లోకసభలో పాలమూరుకు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ %ఃఎ%. అరుణ
మా పార్లమెంట్ పరిధిలో అన్ని రకాల పరిశ్రమలు ఉన్నాయి
వాటిల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు వందల మంది పనిచేస్తున్నారు
ముఖ్యంగా మా మహబూబ్ నగర్ పార్లమెంట్‌లో ట్రిబుల్ ఐటి ఏర్పాటు చేస్తే... మా మహబూబ్ నగర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది,
మా పాలమూరు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వ గల్గుతాము
అంతే కాదు.. మా మహబూబ్ నగర్ పార్లమెంట్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది
ఈ ఐఐఐటీ ఏర్పాటు ఉద్దేశ్యం సభ్యులందరికీ తెలిసిందే.
జాతీయస్థాయిలో విద్యార్థులు, ఉన్నతమైన స్థానాలు చేరేందుకు ఈ ఐఐఐటీలు ఎంతగానో ఉపకరిస్తాయి
జాతీయస్థాయిలో ఐటీ రంగంలో ఇన్నోవెటివ్స్ ఇంప్రూవర్మెంట్ చెందొచ్చు, ఐటీ రంగంలో ఉన్నతమైన లక్ష్యాలు సాధించొచ్చు
కొత్త ఆలోచనలకు పునాది వేయొచ్చు, ఆచరణలో పెట్టొచ్చు
సామాజికి సృహతోపాటు, ప్రస్తుత పోటీ ప్రపంచంతో కలిసి ముందుకెళ్లొచ్చు,
రూరల్ ఏరియాల్లోని ఔత్సాహికులకు, పోత్సాహంతోపాటు, ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించొచ్చు
జాతీయ అంతర్జాతీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా సులువుగా సాధించే అవకాశం ఉంది
ట్రిబుల్ ఐటీ లేక పోవడం వల్ల
మా పరిధిలో పరిశ్రమలు ఉన్నప్పటికీ.. వాటిల్లో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వలేకపోతున్నాము..
మా మహబూబ్ నగర్ లాంటి రూరల్ ఏరియస్ లో ఐఐఐటి ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది- ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం వేదికగా ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నా అని తెలిపారు.

# అందరికీ సమ న్యాయం జరిగేలా చూడాలి

**పేదల పై జరుగుతున్న దాడులను అరికట్టండి**
**డాల్ఫిన్ హోటల్ ,స్వర్ణ గిరి, ఎల్లమ్మ టెంపుల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు చొరవ తీసుకోవాలి**
**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య గ్రామాలలో పోలీస్ పికెటింగ్ లు ఏర్పాటు చేయాలి**
**మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాల పై కఠిన చర్యలు**
**నూతన డీసీపీ ఆకాంక్ష యాదవ్ ను సన్మానించి న సందర్భంలో, పలు సమస్యలను దృష్టికి తీసుకువచ్చిన సంఘాల నాయకులు**




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేనా న్యూస్, మార్చి 27 :** అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని , డిసిపి అకాంక్ష యాదవ్ ను ఎస్, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు కోరారు.గురువారం నూతన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎస్సీ ఎస్టీ బీసీ పేద వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో ఎటువంటి రాజకీయ ఒత్తిడిల కు ప్రజలు తలొగ్గకుండా ,గ్రామాలలో పోలీస్ పికటింగులు ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణంలోని స్వర్ణగిరి దేవాలయం, ఎల్లమ్మ గుడి, డాల్ఫిన్ హోటల్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ప్రమాద కరంగా మారడంతో ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తీసుకువచ్చారు.కార్యక్రమంలో బి ఎస్ పి రాష్ట్ర నాయకుడు బట్టు రామచంద్రయ్య, సామాజికవేత్త కొడారి వెంకటేష్ , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్, ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు,సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగుడు మండలం ఎస్సైగా ప్రవిణ్



**మహుబుబాబాద్ రూరల్ తెలంగాణ సేన :** చిన్న గూడూరు ఎస్.ఐ గా ప్రవిణ్ బాధ్యతలు చేపట్టి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇవ్వడం జరిగింది ప్రవీణ్.

# విద్యార్థుల ఇండ్లకు వెళ్లిన ఎంఈఓ



**తెలంగాణ సేన :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇండ్లకు ఎంఈఓ సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ తో పాటు ఉపాధ్యాయుడు మరో ఉపాధ్యాయుడు వెళ్లి విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.ఆదివారం ఉదయం విద్యార్థులు తల్లిదండ్రులతో చర్చించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు సురేష్ ప్రత్యేక దృష్టి పెట్టారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు కు ఐకెపి కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలి

**సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు.**
**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**
**స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**
**నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**
**సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 27 :** యాసంగి ధాన్యం కొనుగోలు కు, సర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ వెల్లడించారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ సెల్ఫ్ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత , డి.ఈ.ఓ. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి ఇక్కత్ హ్యాండ్ లూమ్ ల జరుగుతున్న నకిలీ ని నివారించండి

**నకిలీలను నివారించేందుకు టీవీ ,సోషల్ మీడియా, హోర్డింగ్ ,బ్రాండ్ అమాసిడర్లతో విస్తృతంగా ప్రచారం చేయాలి**
**కేంద్ర జౌళి శాఖ మంత్రి కి సమస్యల పై లేఖ**
**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 27 :** పోచంపల్లి ఇక్కత్ హ్యాండ్ లూమ్ ల జరుగుతున్న నకిలీ ని నివారించాలని ,కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ వ్రాశారు.తెలంగాణ రాష్ట్రంలోని 30,000 వేల చేనేత వస్త్రాల లో, 15,000 వేల చేనేతలు పోచంపల్లి ఇక్కత్ చీరలను ఉత్పత్తి చేస్తున్నాయి అని పేర్కొన్నారు.ప్రత్యక్షంగా, పరోక్షంగా 50,000 వేల కుటుంబాలకు జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. 2000 సంవత్సరం నుంచి నకిలీ (డూప్లికేట్ ) చీరలు, వస్త్రాల తయారీ మొదలైంది అని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల నుంచి పోచంపల్లి ఇక్కత్ చేనేత మార్కెట్ ను ఈ నకిలీ చీరలు వెదజల్లుతున్నాయి అన్నారు.పోచంపల్లి చుట్టుపక్కల 40 గ్రామాల్లో సుమారు 15,000 వేల చేనేత వస్త్రాలు రూ. 1,000 కోట్లు. ఇందులో కొన్ని షేర్ల ఎగుమతులు జరుగుతున్నాయి.ఇక్కత్ చీరల డూప్లికేషన్ వల్ల పోచంపల్లి మార్కెట్ దెబ్బతింటుంది. చేనేత కార్మికుల జీవనోపాధి పోతుంది. రూ. 10,000 వేల విలువైన పోచంపల్లి చేనేత పట్టు చీరను రూ.600 లకు మాత్రమే నకిలీ చేయవచ్చు. దీంతో పోచంపల్లి లోని నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు తయారు చేసిన డిజైన్లను వారం రోజుల్లోనే మిల్లు యజమానులు కాపీ కొట్టి మార్కెట్లలో డూప్లికేట్ ఇక్కత్ చీరలను ప్రవేశపెడుతున్నారు అని,దీంతో అసలు పోచంపల్లి పట్టు, కాటన్ చీరలకు డిమాండ్ తగ్గింది వివరించారు. 2004 సంవత్సరంలో మేధో సంపత్తి హక్కుల ఐపిఆర్ చట్టం ద్వారా పోచంపల్లి ఇక్కత్ డిజైన్ లు, జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీ-జిఐఆర్ కింద నమోదుకు రక్షణ లేకుండా పోయింది. వేలాది మంది చేనేత కార్మికుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. నేత కార్మికులు జీవనోపాధి కోసం ఇతర వృత్తులు , నగరాలకు వలస వెళ్తున్నారు అని తెలిపారు.నైపుణ్యం లేని పనులు చేస్తున్నారు. డీ-స్కిల్లింగ్ జరుగుతుంది. జీవో ఐ భారతదేశం ఒక వైపు నైపుణ్యం కలిగి ఉంది, మరోవైపు నైపుణ్యం లేని పని కోసం నైపుణ్యం కలిగిన చేనేత నేత.పోచంపల్లి ఇక్కత్ చీరల నకిలీల ను నిరోధించేందుకు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఈ ఫండ్ ద్వారా వచ్చే వడ్డీతో ఒరిజినల్ పోచంపల్లి చేనేత చీరలను ట్యాగ్ చేయాలి. టీవీ,సోషల్ మీడియా, హోర్డింగ్స్ మొదలైన వాటిలో బ్రాండ్ అంబాసిడర్ ద్వారా ఆ ట్యాగ్ విస్తృతంగా ప్రచారం చేయాలి అని సూచించారు. డూప్లికేట్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వెసులుబాటును పొందుతున్నారు.ఇట్టి లేకు కేంద్ర మంత్రి బదులు ఇస్తూ తక్షణ చర్యల కోరకు సంబంధిత శాఖకు పంపండం జరిగింది అని తెలిపారు.

# నిరుద్యోగులను వికసింపజేసే రాజీవ్ యువ వికాసం

**ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల చివరి తేదీ**
**రాష్ట్రంలో ఐదు లక్షల మంది కి స్వయం ఉపాధి కల్పించే పథకం**
**మహిళలకు 25 శాతం ప్రాధాన్యత**
**గ్రామీణ ప్రాంతాల వారికి 1,50,000 ,పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షల కు ఆదాయం మించరాదు**
**జూన్ 2 నుంచి 9 వరకు లబ్ధిదారుల పథకం మంజూరు పత్రాలు**
**తెలంగాణ ,ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలలో పాలుపంచుకున్న వారికి మొదటి ప్రాధాన్యత**
**బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



**హైదరాబాద్ ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చి 27 :** నిరుద్యోగుల జీవితాలను వికసింపజేసేందుకే ,రాజీవ్ యువ వికాసం పథకం అని,బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అర్హత విధి విధానాలను వెల్లడించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసిందని పేర్కొన్నారు.అర్హులైన వారు ఏప్రిల్ 5 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారుల అర్హతలు వయోపరిమితి వార్షిక ఆదాయం,యూనిట్లకు ఇచ్చే రాయితీలు, దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం, వంటి పలు అంశాలను వివరించారు.నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన కోరారు.50 వేల యూనిట్ కు 100శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు.మిగతా యూనిట్లకు 70 శాతం నుండి 90 శాతం వరకు రాయితీ ప్రకటించిందని, రాయితీ మొత్తం పోను మిగతా దాన్ని లబ్ధిదారుల వాటాగా బ్యాంకు అప్పుగా అందజేస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పోర్టల్ విడుదల చేసినట్టు తెలిపారు.దరఖాస్తుల ప్రక్రియ ఏప్రిల్ 5 వరకు కొనసాగుతుందని, ఏప్రిల్ 6 వ తేదీ నుండి మే 30 వరకు దరఖాస్తుల పరిశీలన , ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా జూన్ 2 నుంచి మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో సుమారు 5 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు.యూనిట్ విలువను బట్టి రాయితీ మారుతుందని అన్నారు. రాయితీ కాకుండా మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా అందజేయడం జరుగుతుందని అందులో లబ్ధిదారుడి వాటా ఏమీ ఉండదని తెలిపారు.యూనిట్ విలువ 50,000 ఉంటే ప్రభుత్వం 100 శాతం రాయితీ ఇస్తుందని 50 వేల నుంచి లక్ష వరకు ఉండే యూనిట్లకు 90 శాతం రాయితీ ఉంటుందని ,ఒక లక్ష నుంచి రెండు లక్షలకు 80 శాతం. రాయితీ తెలిపారు. రెండు లక్షల పైన విలువ చేసే యూనిట్ కు 70 శాతం రాయితీ లభిస్తుందని ఉన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ లు సభ్యులు, మైనార్టీ క్రిస్టియన్ మైనార్టీ ఫెడరేషన్లు ఈ బీసీ వర్గాలు రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. దరఖాస్తుదారుల వయస్సు 55 సంవత్సరాల లోపు ఉండాలి అని వ్యవసాయ అనుబంధ రంగాలలో యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి గరిష్ట వయోపరిమితి 60 సంవత్సరాలు దరఖాస్తుదారులకు, రేషన్ కార్డు తప్పనిసరి అని, ఒకవేళ రేషన్ కార్డు లేకుంటే ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో ఒక లక్ష యాభై వేలు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షలకు మించకుండా ఉండాలని ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత జారీ అయిన కుల ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తు సమయంలో పాస్ పోర్టు సైజ్ ఫోటోను అప్లోడ్ చేయాలని, రవాణా రంగానికి సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసే వారికి డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ అనుబంధ యూనిట్లకు పట్టాదారు పాసుపుస్తకాలు తప్పనిసరి అని, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ సమర్పించాలని కోరారు.మహిళలు ఒంటరి మహిళలు వితంతువులకు పూర్తి టార్గెట్ లో 25 శాతం ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్పంచుకున్న వారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇస్తారని కుటుంబానికి ఒకరికి మాత్రమే లబ్ధి చేకూరుస్తారని అంటే ఐదేళ్ల వరకు ఆ కుటుంబానికి చెందిన ఇతరులు అనర్హులు అని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

**ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు**

ఈ పథకానికి ఈనెల 17 నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యిందని వచ్చే నెల 5 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఓబి ఎంఎంఎస్ పోర్టల్ లోనే దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు సమయంలో ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్క్ సేవలు అందుబాటులోనికి తీసుకొని వస్తామని తెలిపారు. దరఖాస్తు ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని అర్హత పత్రాలతో హార్డ్ కాపీని సంబంధిత అధికారులకు అందజేయాలని, గ్రామీణ ప్రాంతాల లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయంలో పట్టణ ప్రాంతాల వారు పురపాలక సంఘాలలో నగరాలలో ఉండేవారు నగరపాలక సంస్థ జోనల్ కార్యాలయాలలో దరఖాస్తు సమర్పించవలసి ఉంటుందని దరఖాస్తు గడువు ముగిసిన తర్వాత రోజు నుంచి అంటే ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 20 వరకు 45 రోజులపాటు మండల స్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తారని ఒకే గ్రామంలో బహుళ స్వయం ఉపాధి పథకాలకు అవకాశం ఉండదని అర్హతకు సంబంధించిన పరిశీలన పూర్తి అయ్యాక ఎంపిక చేసిన దరఖాస్తులను జిల్లా స్థాయి పరిశీలనకు పంపుతారని మే 21 నుండి 31 వరకు జిల్లా స్థాయిలో పరిశీలన ఉంటుందని ఆ తర్వాత ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను జిల్లా ఇన్చార్జి మంత్రికి పంపుతారని, మంత్రి ఆమోదం పొందిన దరఖాస్తులను ఈ పథకంలో లబ్ధికి ఎంపిక చేస్తారని తెలంగాణ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా జూన్ 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారని లబ్ధిదారులు వారు ఎంపిక చేసుకున్న స్వయం ఉపాధి లో వారం నుంచి పక్షం రోజులపాటు శిక్షణ ఇస్తారని రాయితీ విడుదల అయిన 16 రోజులలో లబ్ధిదారులు బ్యాంకు ఖాతాను తెరవ వలసి ఉంటుందని నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.


# అయోడిన్ ఆవశ్యకత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - సురేష్ బాబు

**ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ అధికారి**



**చండూరు, మార్చి 27, తెలంగాణ సేన :** అయోడిన్ ఆవశ్యకతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ అధికారి సురేష్ బాబు అన్నారు. గురువారం నాడు చండూరు మండలం పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (%గ్రాూ%) నందు ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా పోషణ్ మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ అయోడిన్ ఆవశ్యకత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అయోడిన్ మరియు పోషకాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం కారణంగా వివిధ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నాడు.అనంతరం వివిధ ఆరోగ్య స్టాల్స్ ను ఏర్పాటు చేసి సామాజిక వయోజన మహిళలకు మరియు కౌమార బాలబాలికలకు అయోడిన్ యొక్క ఉపయోగాలను, బలవర్ధకమైన ఆహారపు అలవాట్లను గురించి వివిధ ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు ,ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా ఆటల్లో విద్యార్థులకు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల మేడం మరియు ఇతర ఉపాధ్యాయుల బృందం అలాగే ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సిబ్బంది అనురాధ,మనోహర్, వెంకన్న సురేష్, ఏఎన్ఎం,అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రమాయణం %-% కోతి మూక



మా బడిలో ఓ కోతి మూక ఉండేది. టీచర్లంటే భయం ఉన్నా.. వాళ్లనుకూడా అప్పుడప్పుడూ ఆట పట్టించేది. అలా.. మా లడ్డు సారును కుర్చీలో ఇరుక్కునేలా చేశారు. దూర్వాసుడనే పేరున్న సింహాచారి సారును కూడా ఇలాగే ఇబ్బంది పెట్టారు. సింహాచారి సారు ధోతి కట్టుకునేవాడు. సన్నగా, పొడుగ్గా పొగచూరిన కర్రకు బట్టలు తొడిగినట్టు ఉండేవాడు. మా ఎనిమిదో తరగతి గది ఓ పెద్ద పొడవాటి గుడిసె. దాంట్లో ఒకపక్క ఎయిత్ ఏ, మరోపక్కన ఎయిత్ బీ క్లాసులు ఉండేవి. మధ్యలో అబ్బాయిలు సైకిల్స్ పెట్టేవాళ్లు. సింహాచారి సారు పాఠం చదువుతూ పోయేవాడు తప్ప అర్థమయ్యేలా, సొగసుగా తెలుగు పాఠం చెప్పడం ఆయనకు వచ్చేది కాదు. ముఖ్యంగా పద్యభాగం బోధించేటప్పుడు పద్యం రాగయుక్తంగా కాకుండా గడగడా చదివి ప్రతిపదార్థం చెప్పి.. "ఆఁ.. ఇగ చదువుకోండి" అనేవాడు. తొమ్మిది, పదో తరగతుల వారికి నరసింహమూర్తి సారు రసరమ్యంగా పద్యాలు పాడుతూ, కథలు చెబుతూ ఎంతో ఆసక్తిగా పాఠం చెబితే.. ఈయనేమో తెలుగు భాషంటేనే ఉత్సాహం పోయేలా చెప్పేవాడు. ఓరోజు సింహాచారి సారు మా క్లాసుకు వచ్చాడు. "ఆఁ.. పుస్తకాలు తియ్యండి" అంటూనే కుర్చీలో కూర్చున్నాడు. అంతే.. దభాల్న వెనక్కు పడిపోయాడు. "అయ్యో.. సారు పడ్డడు" అంటూ ఒకల్లిద్దరు మగపిల్లలు పరిగెత్తి లేవదీశారు. ఆయన దిగ్భ్రాంతి నుండి తేరుకుని విపరీతమైన కోపంతో ఊగిపోయాడు. ముక్కుపుటాలు అదురుతున్నాయి. "ఎవడ్ర వాడు?! తన్నేను గాడిదను! బయిటికి రా!" అని అరిచాడు.. బుస్సుబుస్సుమని గాలి వదులుతూ. అంతా నిశ్శబ్దం.. ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు. కుర్చీకి మూడే కాళ్లున్నాయి. నాలుగో కాలుండే చోట పైకి తెలియకుండా ఉండేలా టెంపరరీగా ఓ వెదురు కర్ర ఆనించినట్టు ఉన్నారు. ఆయన కూచోగానే కుర్చీ బ్యాలెన్స్ లేక పడిపోయింది. "సరే! మీకందరికీ తెలుసు గానీ చెప్పరు గద! మంచిది.. నేనే తెలుసుకుంట! ఎవ్వరు జేసిన్రో తెలుసుకొని, వాణ్ని ప్రేయర్ల అందరు జూడంగ తన్నియ్యకుంటే జూడండి! నేను మాటంటె మాటే!" అన్నాడు. అయినా.. ఒక్కలు కూడా లేచి నిలబడలేదు. ! ఎవ్వడో తెలిసి వాణికి శిక్ష పడేదాకా నేను మీ క్లాసుకు రాను. మీకు పాఠం చెప్పను" అని పంచభూతాల సాక్షిగా భీషణ ప్రతిజ్ఞ చేశాడు. ఆ తరువాత విసవిసా నడుచుకుంటూ వెళ్లిపోయాడు. సరాసరి హెడ్మాస్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఆయన మాటలు మాకేమీ షాక్ కలిగించలేదు. మామూలుగానే విన్నాం. 'ఇస్కా అంజామ్ దేఖ్‌తే రహో' అన్నా కూడా.. మాకు భయం కలుగలేదు. వెనుకనుంచి ఓ అబ్బాయి మాత్రం.. "ఆఁ.. మంచిగయింది. ఇగ ఈయినె మన క్లాసుకు రాకుంటె మనకే మంచిది" అన్నాడు గట్టిగా. అందరం నవ్వాం. కానీ, ఐదు నిమిషాల్లో నాకు హెడ్మాస్టర్ నుండి పిలుపు వచ్చింది. వెళ్లాను. హెచ్ఎం సార్, వరదా రెడ్డి సారు, ఇంకా బుసలు కొడుతూనే సింహాచారి సారూ ఉన్నారు. "రమా! నువ్వు నిజం చెప్తవ్! నీకు అబద్ధమాడుడు రాదు. కుర్చీ కర్ర ఇరగ్గొట్టి ఎదటి పుల్ల ఆనిచ్చి పెట్టింది ఎవరమ్మా?!" అని నిజనిర్ధారణ కమిటీ తరఫున వరదారెడ్డి సారు అడిగాడు. నేను సత్య హరిశ్చంద్రుడి చెల్లెల్ని మరి! "నాకు తెల్వదు సార్! కుర్చీ అట్లనే ఉన్నదనుకున్న! అసల్కు ఎవరైనా కుర్చీ కాలెట్ల తీస్తరు సార్?!" అని అడిగాను. సింహాచారి సారు మరొక్కసారి బుస్సుమన్నాడు. నన్ను రెండుమూడు సార్లు అడిగి.. నాకు తెలియదన్నాక.. "ఈ అమ్మాయికి తెల్వదు సార్! తను చూస్తె చెప్పేదే! అయినా ఏదో కోతి పోరగాళ్లు! ఒదిలి పెట్టండి సార్! నేను ఆ క్లాసుకు పొయ్యి మగ పోరగాండ్లనందర్ని ఇయ్యర మయ్యర జోపుత.. సరేనా! ఇగ నువ్వు పోమ్మా!" అన్నాడు వరదారెడ్డి సారు. "నేను ఒదుల సార్! వాడెవ్వడో తెలువాలె! అంతదనుక నేను వాండ్ల క్లాసుకు పోను" అన్నాడు భీష్మప్రతిజ్ఞ చేసినాయన. "రమా! నువ్వు నిజం చెప్తవ్! నీకు అబద్ధమాడుడు రాదు. కుర్చీ కర్ర ఇరగ్గొట్టి ఎదటి పుల్ల ఆనిచ్చి పెట్టింది ఎవరమ్మా?!" "ఈ అమ్మాయికి తెల్వదు సార్! తను చూస్తె చెప్పేదే! అయినా ఏదో కోతి పోరగాళ్లు! ఒదిలి పెట్టండి సార్! నేను ఆ క్లాసుకు పొయ్యి మగ పోరగాండ్లనందర్ని ఇయ్యర మయ్యర జోపుత.. సరేనా! ఇగ నువ్వు పోమ్మా!" మొత్తానికి నెల రోజులపాటు మాకు నరసింహమూర్తి సారు వచ్చి వినసొంపుగా పాఠాలు చెప్పాడు. ఇక సింహాచారి సారు రాడని నిర్ధారించుకున్నాక మా ఆనందం ఎక్కువకాలం ఉంచకుండా.. ఏం నచ్చచెప్పారో ఏమో, మళ్లీ మా క్లాసుకు వచ్చాడు. పిల్లలందరూ ఉసూరుమన్నారు. అయితే.. అప్పటికీ, ఇప్పటికీ ఆ కుర్చీ కాలు విరగ్గొట్టిన శూరుడెవరో ఎవరికీ తెలియలేదు.

## రోజుకు గుప్పెడు కాలిఫోర్నియా బాదం పప్పులు.. మెరుగైన ఆరోగ్యం కోసం సహజమైన విధానం



కాలిఫోర్నియాలోని బాదం పప్పు బోర్డు నేడు వివాంటా హొటల్లో 'రోజుకు ఒక గుప్పెడు బాదం పప్పులు: నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యానికి తోడ్పడటానికి సహజ విధానం' అనే శీర్షికతో విశిష్ట పరిజ్ఞానంతో కూడిన సెషన్‌ను నిర్వహించింది. ఈ సెషన్‌లో న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట, శీలా కృష్ణ స్వామి, ప్రముఖ భారతీయ మోడల్, అందాల పోటీ టైటిల్ విజేత, వ్యవస్థాపకురాలు ప్రజ్ఞా అయ్యగారి సహా ప్యానెలిస్టులు పాల్గొన్నారు. వారు ఆహార సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కాలిఫోర్నియా బాదం పప్పులను రోజువారీ ఆహారంలో చేర్చడం, నేటి వేగవంతమైన జీవితంలో మొత్తం ఆరోగ్యానికి ఎలా తోడ్పడుతుందో ప్యానెలిస్టులు వెల్లడించారు. ఈ సెషన్‌కు ఆర్ జె సౌజన్య సంధానకర్త గా వ్యవహరించారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో సమతుల్య, ఆరోగ్యకరమైన జీవనశైలిని సాధించడం చాలా కష్టంగా మారింది. దీనివల్ల మధుమేహం, గుండె జబ్బులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) అంచనా ప్రకారం ఈ జీవనశైలి వ్యాధులు భారతదేశంలో ఏటా ఆరు మిలియన్ల మంది ప్రాణాలను బలిగొంటున్నాయి. దీర్ఘకాలిక అనారోగ్యాలు 2030 నాటికి దేశానికి %వి%6 ట్రిలియన్ల నష్టం కలిగిస్తాయని అంచనా వేశారు. ఈ ఆరోగ్య సంక్షోభానికి పౌష్టికాహారం తీసుకోవడమేనని ప్రధాన కారణమని తెలిపారు. డ్రై ఫ్రూట్స్‌లో రారాజు అయిన కాలిఫోర్నియా బాదంలు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, కాల్షియం, డైటరీ ఫైబర్, జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్నాయని, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు నిర్వహణ, రోగనిరోధక శక్తిని పెంచడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని వెల్లడించారు. అదనంగా అత్యంత కష్టతరమైన తన షెడ్యూల్‌ను నిర్వహించడానికి ప్రజ్ఞా తాను అనుసరించే విధానాన్ని పంచుకున్నారు. పోషకాలు అధికంగా ఉండే బాదం వంటి ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వడం, భోజన ప్రణాళిక, క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం, ధ్యానం వంటివి చేస్తానని వెల్లడించారు. కాలిఫోర్నియాలోని ఆల్మండ్ బోర్డ్‌తో కలిసి ఇటీవల నిర్వహించిన యు గవ్ సర్వేను కూడా ఈ చర్చలో ప్రస్తావించారు, భారతదేశంలోని అగ్రగామి 5 శాఖాహార ప్రోటీన్ వనరులలో బాదం స్థానం పొందిందని వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం అన్ని ప్రాంతాలలో 10 మందిలో 6 గురు కంటే ఎక్కువ మంది బాదంను అధిక ప్రోటీన్ వనరుగా గుర్తిస్తున్నారు. అలాగే 10 మందిలో 8 మంది తాము ప్రతిరోజూ బాదంను తీసుకుంటామని చెప్పారు, ఇది భారతదేశంలో పోషకమైన చిరుతిండిగా ప్రజాదరణను బలోపేతం వెల్లడిస్తుంది. న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్ శీలా కృష్ణస్వామి మాట్లాడుతూ "మన బిజీ జీవనశైలి తరచుగా అనారోగ్యకరమైన ఆహార ఎంపికలకు దారితీస్తుంది. చిన్న మార్పులు పెద్ద తేడాను కలిగిస్తాయని నేను నమ్ముతున్నాను. అల్ట్రా-ప్రాసెస్డ్ స్నాక్స్ కు బదులుగా బాదం వంటి సహజ ఎంపికలను చేసుకోవటం వంటివి దీనిలో ఉన్నాయని తెలిపారు. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో నిండిన బాదం మీరు సంతృప్తి చెందడానికి, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి , గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నిర్వహణ , మెరుగైన చర్మానికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో బహుళ బాధ్యతలను నిర్వహించేటప్పుడు వీటిని తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శక్తివంతమైన మిత్రులుగా మారతాయి" అని అన్నారు. భారతీయ మోడల్, అందాల పోటీ టైటిల్ విజేత మరియు వ్యవస్థాపకురాలు, ప్రజ్ఞ అయ్యగారి మాట్లాడుతూ "మోడలింగ్ పరిశ్రమలో ఉండటం వల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి ప్రయత్నిస్తూనే నేను తరచుగా షూట్‌లలో పాల్గొంటుంటాను. నా బిజీ షెడ్యూల్‌కు సరిపోయే పోషకమైన, సహజమైన , అనుకూలమైన స్నాక్స్ కోసం నేను ఎల్లప్పుడూ వెతుకుతుంటాను. బాదం పప్పులు చిన్నప్పటి నుండి నాకు ఇష్టమైనవని తెలిపారు. అవి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉందనే భావన కలిగిస్తాయి. అనారోగ్యకరమైన చిరుతిండిని నివారించడానికి నాకు సహాయపడతాయి. నా దినచర్యలో బాదం పప్పును చేర్చుకోవడం వల్ల నా చర్మంతో సహా నా మొత్తం ఆరోగ్యంలో స్పష్టమైన తేడా వచ్చిందన్నారు. నేను వాటిని వాటి సహజ రూపంలో తినడానికి ఇష్టపడతాను. నేను ఎక్కడికి వెళ్లినా ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్లడం మాత్రం మరువను " అని అన్నారు. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాదం వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని రోజువారీ దినచర్యలలో చేర్చడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో ఆరోగ్యకరమైన జీవనానికి బాదం ఎంతో ఉపయోగడుతుందని ప్యానెలిస్టులు తెలిపారు.

# అంతగా ఆశించడం కూడా అత్యాశే!



రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలను చూస్తుంటే మహాకవి వేమన శతకంలోని 'అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను..' అనే పద్యం పదే పదే గుర్తుకువస్తున్నది. అటు అల్పుడు ఇటు శాంతమూర్తి బుద్ధిని పోల్చిన తీరును బేరీజు వేసుకోవాలి. ఇదే పద్యంలో 'కంచుమ్రోగునట్లు కనకంబు' అనే వ్యాఖ్యానాలను కూడా గుర్తుచేసుకోవాలి. కంచు శబ్దం చేసినట్టుగా, బంగారం శబ్దం చేయదు! అలాగే అల్పబుద్ధి కలిగినవాడిని కంచుతోనూ, శాంతమూర్తిని బంగారంతో పోల్చాడు వేమన. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అల్పబుద్ధి కలిగినవాడు కాబట్టే ఎప్పుడూ.. డాంబికాలు పోతూ, ఆడంబరంగా, తుపాకీ రాముడి వలె మాటలు చెప్తుంటడు. శాంతమూర్తి అయిన కేసీఆర్ ఎల్లప్పుడూ శాంతంగా ఉంటాడు. ఓటుకు నోటు కేసు లో నిందితుడైన రేవంత్‌ను, ఒంటి చేత్తో రాష్ట్రాన్ని సాధించి తెచ్చుకొని తెలంగాణను అన్నిరంగాల్లో నంబర్ వన్‌గా నిలిపిన కేసీఆర్‌తో పోల్చడమే సరికాదు. సీఎం రేవంత్ వ్యవహారశైలిపై కాంగ్రెస్ పార్టీలో నే విపరీతమైన చర్చ జరుగుతున్నది. ఓ మరుగుజ్జుకు కాంగ్రెస్ అవకాశం ఇచ్చినందుకు ఆ పార్టీ హైకమాండ్ సిగ్గుతో తలదించుకుంటున్నట్టుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. పద్నాలుగేండ్ల ఉద్యమ పార్టీ, పదేండ్ల అధికార పార్టీ అయిన బీఆర్ఎస్‌ను కాదని, అబద్ధపు ప్రచారాలు నమ్మి ప్రజ లు కాంగ్రెస్ పారీకి ఓ అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ కంటే, కేసీఆర్ పాలనను మరిపించే విధంగా రేవంత్ పాలన ఉంటుందని తెలంగాణ ప్రజలు ఆశించారు. అందుకనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఐదేండ్లు సుభిక్ష పాలన అందించాలని, బీఆర్ఎస్ కంటే రెట్టిం పు పాలన సాగించాలని నిండైన ఆశీర్వచనం ఇచ్చారు. గాడి తప్పుతున్న పాలన పట్ల విమర్శలు గుప్పించరాదని, ఏడాది సమయం ఇవ్వాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హితవు పలికారు. తెచ్చుకున్న తెలంగాణ తెర్లవుతున్నా, తన పథకాలన్నింటినీ రద్దు చేస్తున్నా, కార్యకర్తలు, నేతలపై కేసులు పెడుతున్నా మౌనంగా ఉన్నారే తప్ప, రేవంత్‌ను విమర్శించలేదు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి పాలన గాలికివొదిలి పదే పదే కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని తిట్ల దండకం తో మాట్లాడుతున్నారు. రేవంత్ వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నా, మాట్లాడాలన్నా ఆయన స్థాయికి తగ్గవారెవరున్నారని ప్రశ్నించడం తప్పా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడమే మంచిదని ఓ కొడుకుగా ఆయన తలపోయడంలో తప్పేమిటి? నిజంగా కూడా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావాలి? ఎవరితో చర్చించాలి? ఓ పక్క ఏడాదిన్నర ఏడుపుగొట్టు పాలన చూసి ప్రజల పక్షాన అసెంబ్లీకి కేసీఆర్ రావాలని, ఆయన సలహాలు కావాలని ఓ పక్క కాంగ్రెస్ సీనియర్లు అంటుంటే సారొస్తే ఏం జరుగుతుందో ముందే ఊహించి ఆయన్ను కట్టడి చేసే చర్యలకు సీఎం రేవంత్ రెడ్డి ఒడిగట్టినట్టు స్పష్టమవుతున్నది. అంటే అన్నంపెట్టిన వాడికి సున్నం పెట్టేవిధంగా ఆశీర్వచనాలందించిన కేసీఆర్‌నే తరచూ తూలనాడటం, ఆయన కుటుంబాన్ని లక్ష్యం చేయ డం ఓ అడుగు ముందుకేసి ఆయన మరణాన్ని కోరుకోవడం అంటే ముఖ్యమంత్రి తన స్థాయిని తానే దిగజార్చుకోవడం. ఆరోగ్యంగా , ఆపద్బాంధవుడిలా ఉం డే కేసీఆర్ మార్చురీకి పోవాలని నీచ బుద్ధితో సీఎం రేవంత్ ఎందుకు కోరుకుంటున్నరు? ఎంత శత్రువై నా, పగ, ప్రతీకారం ఉన్నా ఎదుటి వ్యక్తి మరణాన్ని ఎలా కోరుకుంటారు? అసలు రేవంత్ ఉద్దేశమేమిటన్న చర్చ జోరుగా సాగుతున్నది. ఓ పక్క కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన విలువైన సూచనలు పాలన అనుభవాలు తెలంగాణ కు అనివార్యమని స్పీకర్, మంత్రులు సహా కాంగ్రెస్ పార్టీ సీనియర్లు నేరుగా వెళ్లి బతిమిలాడుతుంటే ఇం కోపక్క సీఎం రేవంత్ కేసీఆర్‌ను కేంద్రంగా చేసుకుని 15 నెలల నుంచి చేస్తున్న విమర్శలను చూస్తుంటే నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తూ కడుపులో విషపు కత్తులు పెట్టుకు తిరుగుతున్నట్టుగానే కనిపిస్తున్నాయి. రాష్ట్రాన్ని తెచ్చిన పెద్దాయన మరణశాసనా న్ని స్వయంగా సీఎం లిఖించడాన్ని తెలంగాణ సమా జం నిశితంగా గమనిస్తున్నది. కేసీఆర్ స్టేచ్చర్ మీద ఉన్న తెలంగాణ వాదానికి ఊపిరిపోసి రాష్ట్రాన్ని సాధించినవారు. మార్చురీకి మర్లుతున్న రైతుల జీవితాలను మార్చడానికి భగీరథ తపస్సు చేసినవారు. వలస పాలకుల చేతిలో జీవచ్ఛవంలా ఉన్న తెలంగాణకు జీవం పోసినవారు. నీళ్లు లేక నెర్రలు బారిన ఈ నేలకు కృష్ణా, గోదావరి జలాలతో దూప తీర్చినవారు. అన్నం మెతుకు దొరకని తెలంగాణను అన్నపూర్ణగా మార్చినవారు. షాక్‌లు ఇచ్చే కరెంటును సరిచేసి 24 గంటల వెలుగులు విరజిమ్మేలా చేసినవారు. తెర్లయిన తెలంగాణ బతుకుల కు తెరచాపై గమ్యం చూపినవారు కేసీఆర్. బక్క పలుచని మనిషైనా ఉక్కు గుండె గలవాడు కేసీఆర్. గడ్డి పోచ లెక్క పదవులను విసిరేసి తెలంగాణను సాధించి ప్రజల హృదయాలను గెలుచుకున్నవారు కేసీఆర్. అలాంటి ధీశాలిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత జుగుప్సాకరమైన వ్యాఖ్యల పట్ల యావత్తు తెలంగాణ సమాజం తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేస్తున్నది. హొదా, వయస్సు, యశస్సు గుర్తెరుగకుండా ఉచ్ఛం, నీచం తేడా తెలియని సభా నాయకుడి మధ్య కూర్చుంటే సభకే అవమానం. కేసీఆర్ ఇవాళ అధికారంలో లేకపోవడం వల్ల ఆయన లోటు స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. నిర్బంధకాండ, అక్రమ కేసులు, అరెస్టులు నిత్యకృత్యమయ్యాయి. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి జీవనాడిగా నిలిచిన రైతు బంధును కోల్పోయారు. మత్స్యకారులు చేప పిల్లల పంపిణీ కోల్పోయారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన దళిత బంధును కోల్పోయారు. బీసీలకు బాసటగా నిలిచిన బీసీ బంధును కోల్పోయా రు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు కేవలం వ్యక్తిగత కక్షతోనే చరమగీతం పాడాడు. గుర్రానికి వేగం ఉండాలి. ఏనుగుకు బలం ఉండా లి. రాజుకు పాలనాదక్షత ఉండాలి. మంత్రికి తెలివి ఉండాలి. బంటుకు భక్తి ఉండాలి. సేనాధిపతికి వ్యూహం ఉండాలి. సైనికుడికి తెగింపు ఉండాలి. ఇవన్నీ కలగలిపే రాజ్యం, ఆ రాజ్యం సుభిక్షం. పై లక్షణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవ్వరికీ ఏ ఒక్క లక్ష ణం లేదన్నది సుస్పష్టం. అసమర్థుడి చేతిలో రాష్ట్రాన్ని పెట్టి ఫలితాలు ఆశించడం వృథా ప్రయాస. అబద్ధాలు, మోసాల్లో రాటుదేలిన ముఖ్యమంత్రి రేవంత్ నుంచి తెలంగాణ సమాజం ఇంతకన్న ఎక్కువగా ఆశించడం కూడా దండుగే.

# షాకింగ్ రేటింగ్స్





సినిమా విడుదల కాగానే, రేటింగ్స్ కోసం వెతికేస్తున్నారా? ఐఎండీబీ, బుక్ మై షో, రాటెన్ టొమాటోస్ తదితర సంస్థలు ఇచ్చే రేటింగ్స్ ఆధారంగా సినిమా చూడాలా వద్దా అని నిర్ణయించుకుంటున్నారా? అయితే, మీరు మోసపోవచ్చు! 'బుజ్జితల్లీ వచ్చేత్తన్నానే.. !!' అన్న మాటల్లో ఏమోషన్ చూడాలి గానీ.. రేటింగ్ కాదు! ఎందుకంటే.. సినిమా రేటింగ్స్ వెనుక ఓ పెద్ద మాఫియానే నడుస్తున్నదని మీకు తెలుసా? ఈ మాఫియా ఎలా పనిచేస్తుందో, ప్రేక్షకులను ఎలా మోసం చేస్తున్నారో తెలిస్తే షాక్ అవుతారు. సినిమా విడుదలవుతూనే పలు రేటింగ్ వెబ్‌సైట్లలో పాజిటివ్ లేదా నెగటివ్ రేటింగ్స్ పుంజుకోవడం మీరు గమనించే ఉంటారు. మరైతే, ఈ రేటింగ్స్ నిజమేనా? లేక డబ్బుతో నడిచే గేమా? చాలా సినిమాల రేటింగ్స్ వెనుక పెయిడ్ రివ్యూస్ ఓ పెద్ద బిజినెస్‌గా మారింది. ఓ భారీ బడ్జెట్ మూవీని ప్రమోట్ చేయాలంటే డిజిటల్ మార్కెటింగ్ టీమ్‌లు ముందుగా హై రేటింగ్స్ అందజేస్తాయి. ఈ రేటింగ్స్ చూసి ప్రేక్షకులు థియేటర్‌కి పరుగులు పెడతారు. కానీ, కొన్ని రోజుల్లో అసలు నిజం బయటపడుతుంది! సినిమా విడుదల కాగానే, కొన్ని నిర్మాణ సంస్థలు, పీఆర్ ఏజెన్సీలు డబ్బులు ఇచ్చి మరీ రేటింగ్స్ పెంచేస్తున్నాయి. సినీ జర్నలిస్టులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, బోట్స్.. ఇలా చాలామంది రేటింగ్ మాఫియాలో భాగస్వాములే అనేది కాదనలేని సత్యం. ఉదాహరణకు, ఒక పెద్ద సినిమా విడుదల కాగానే పేరొందిన సైట్ లో 5/5 రేటింగ్స్‌తో సమీక్షలు వెల్లువెత్తుతాయి. మరోవైపు ప్రత్యర్థి నిర్మాణ సంస్థలు.. ఫ్యాన్ గ్రూపులు నెగెటివ్ రేటింగ్స్ ఇచ్చి సినిమాను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తాయి. ఇంకా చెప్పాలంటే.. యూట్యూబర్లు, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా వేదికలపై తప్పుడు ప్రచారం చేస్తారు. బాక్సాఫీస్ కలెక్షన్లు రాకముందే సినిమా ఫ్లాప్ అని కన్‌ఫర్మ్ చేసేస్తున్నారు.

### ప్రేక్షకులు బకరాలు.. ప్రొడ్యూసర్లకు నష్టాలు..

రేటింగ్ మాఫియా వెనుక ఫేక్ నెగెటివ్ క్యాంపెయిన్లు కూడా ఉంటున్నాయి. కొన్ని సినిమాలు విడుదలకు ముందే ఐదు పాయింట్లకుగాను ఒకటో, రెండో రేటింగ్ ఇచ్చి ముంచేస్తున్న ఫేక్ రాయుళ్లు. ఒకే వ్యక్తి వందల అకౌంట్లతో నెగెటివ్ రివ్యూస్ ఇవ్వగలడు. ఇది టికెట్ కొనాలనుకున్న ప్రేక్షకుడిపై చాలా ప్రభావం చూపుతున్నది. దీంతో మంచి సినిమాలు కూడా ప్రేక్షకుల ఆదరణ లేక డిజాస్టర్స్‌గా మిగిలిపోతున్నాయి. ఈ రేటింగ్స్ మాఫియా వల్ల ప్రేక్షకులు బకరాలైతే, నిజాయతీగా సినిమాలు తీసే దర్శకనిర్మాతలూ మునిగిపోతున్నారు. నానాటికీ థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గి, డిజిటల్ పైరసీ పెరుగుతున్నది. ఈ రేటింగ్ వెబ్‌సైట్‌లో బోట్ అకౌంట్స్ హవా పెరిగింది. ఇటీవల కొన్ని పెద్ద సినిమాలు విడుదల రోజు 4.5 రేటింగ్‌తో మొదలై, నాలుగు రోజుల్లో 2కి పడిపోయాయి. నిజమైన ప్రేక్షకుల కంటే, బోట్ అకౌంట్స్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నది. సైబర్ సెక్యూరిటీ నిపుణుల ప్రకారం.. వీటిని పూర్తిగా నిలువరించడం అసాధ్యమే! అయితే వాస్తవమైన యూజర్ రివ్యూలను గుర్తించేందుకు కొన్ని కొత్త టెక్నిక్స్‌ను వెబ్‌సైట్లు అమలు చేయాల్సిన అవసరమైతే ఉంది.

### అభిమానులేం చె బుతున్నారు?

'ఆన్‌లైన్ రేటింగ్స్ సినిమాలకు చక్కని ప్రామాణికంగా నిలవాలి గానీ, ఆడియెన్స్‌ను తప్పుదోవ పట్టించేలా ఉండకూడదు! ఒకరిపై ఒకరు రివ్యూస్‌తో దాడి చేసుకుంటే, నాణ్యమైన సినిమాలకు నష్టం!! రేటింగ్స్ కాకుండా, ట్రైలర్, మౌత్ టాక్, ఫిల్మ్ క్రిటిక్స్ అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి' అని సూచిస్తున్నారు విశ్లేషకులు. ఫేక్ హైప్, నెగెటివ్ క్యాంపెయిన్ల వల్ల నిజమైన టాలెంట్ వెలుగులోకి రాకుండా పోయే ప్రమాదం ఉంది. ప్రేక్షకులు సినిమా థియేటర్లో చూడాలా? వద్దా? అనేది ఆన్‌లైన్ రేటింగ్స్ మీద ఆధారపడి నిర్ణయించడం కరెక్టు కాదు. థియేటర్‌కు వెళ్లి సినిమా టికెట్ కొనకముందే, ఆన్‌లైన్ రేటింగ్ చూసి సినిమాను అంచనా వేయడం ఎంత వరకు సబబు అని ప్రేక్షకులు వేసుకోవాల్సిన ప్రశ్న! నటీనటులు నచ్చి, సంగీతం మెప్పించి, దర్శకుడి ప్రతిభపై నమ్మకం ఉండి, ట్రైలర్ ఆసక్తికరంగా ఉందనిపిస్తే.. సినిమా చూడాలన్న నిర్ణయానికి రావాలి! అప్పుడు కూడా ఎందుకులే అనిపిస్తే%ౌ% చూడకపోవడం మీ ఇష్టం. అంతేకానీ, రేటింగ్స్ ఆధారంగా నిర్ణయానికి రావొద్దు.

### రేటింగ్స్ ఎలా గుర్తించాలి?

రేటింగ్స్ చూసినప్పుడు.. ఎక్కువ శాతం 1 ఇచ్చి, ఆ వెంటనే దానికి విరుద్ధంగా 5 స్టార్ రేటింగ్స్ కనిపిస్తే అది మానిప్యులేట్ బాపతు అని గుర్తించాలి. కొన్ని సమీక్షల్లో సహజత్వం ఉండదు. సన్నివేశాలు, వాటి తాలుకూ భావోద్వేగాల గురించి వీటిలో ప్రస్తావించరు. సాధారణ పదజాలంతో ఏదేదో రాసేస్తారు. ఇలాంటి రివ్యూలను బోట్స్ లేదా డబ్బులు తీసుకుని రాసినవిగా అనుమానించాలి. సినిమా విడుదలైన కొన్ని గంటల్లోనూ రివ్యూ స్కోర్‌లో ఊహించని హెచ్చుతగ్గులు గమనిస్తే కచ్చితంగా ఫేక్ అని నిర్ణయానికి రావాలి. కామెంట్స్ వికృతంగా కనిపిస్తే.. నెగెటివ్ పబ్లిసిటీ చేస్తున్నారని గుర్తించాలి. నకిలీ సమీక్షలు రాసిన వ్యక్తులు, సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకోవాలి. రివ్యూలను నమ్మి సినిమా చూడాలా? వద్దా? అనే నిర్ణయానికి రావడం సరైన విధానం కాదని ప్రేక్షకులకు అవగాహన కల్పించాలి. సినిమా విడుదలైన మొదటి మూడు రోజులు రేటింగ్స్‌ను నిషేధించాలి. గతంలో సినిమా విడుదలైన రెండు వారాల తర్వాతే రివ్యూలు ఇచ్చేవారు! అప్పటికి సినిమా భవిష్యత్తును ప్రేక్షకులు తేల్చేసే వారు కూడా!

## ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌పై చట్టాల బాధ్యత రాష్ట్రాలదే లోక్‌సభలో కేంద్రమంత్రి ప్రకటన




ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గ్యాబ్లింగ్‌కు సంబంధించిన చట్టాలను రూపొందించడం రాష్ట్రాల బాధ్యతని కేంద్రం లోక్‌సభలో స్పష్టం చేసింది. లోక్‌సభలో ఈ అంశంపై డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం.. ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో డీఎంకే ఎంపీ దయానిధి మారన్ ఆన్‌లైన్ గేమింగ్ సైట్‌లను నిషేధించడానికి ఎందుకు నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, ఈ విషయంలో కేంద్రం సైతం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందిస్తూ.. రాజ్యాంగం ప్రకారం.. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ రాష్ట్రాల జాబితా కిందకు వస్తాయని, ఈ క్రమంలో చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు ఉందన్నారు. 'రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి, దేశ సమాఖ్య నిర్మాణాన్ని గౌరవించండి' కేంద్ర మంత్రి స్పందించారు. ఇప్పటి వరకు 1,410 ఆన్‌లైన్ గేమింగ్ సైట్‌లపై చర్యలు తీసుకున్నామని, వాటిని నిషేధించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా చర్యలు తీసుకుంటోందని, అయితే చట్టపరంగా తమ ప్రాంతాల్లో వాటిని నియంత్రించడం రాష్ట్రాల బాధ్యత అని పేర్కొన్నారు. 'ఇండియన్ జస్టిస్ కోడ్' సెక్షన్ 112 కింద ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌పై చర్యలు తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

# చికెన్ తిన్న తర్వాత ఇవి అసలే తినొద్దు!



చాలామంది చికెన్ తో పాటు పెరుగును కలుపుకొని తింటూ ఉంటారు. పొరపాటున కూడా చికెన్ తో పెరుగు తినకూడదు . ఇలా చేసిన జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇక బిర్యానీలో కూడా పెరుగు కలుపుకుని తినేవారు చాలామంది ఉన్నారు. చికెన్ తో పాటు బిర్యానీలో పెరుగు కలుపుకుని తింటే ఆ తర్వాత జీర్ణం కాక ఇబ్బంది పడాల్సి వస్తుంది.

**పండ్ల రసాలు, కూల్ డ్రింక్స్ తాగుతున్నారా?**

చికెన్ తిన్న తర్వాత చాలామంది పండ్లరసాలను, కూల్ డ్రింక్స్ ను తాగుతారు. అయితే అది ఏమాత్రం మంచిది కాదు. చికెన్ తిన్న తర్వాత పండ్ల రసాలు తాగడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే చికెన్ తర్వాత పండ్ల రసాల జోలికి, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లకుండా ఉంటేనే మంచిది.

చికెన్ తిన్నాక ఆలు గడ్డలు తింటున్నారా ?

చాలామంది చికెన్ తిన్న తర్వాత తెలిసో తెలియకో బంగాళదుంపలను తింటే కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. **చికెన్ తిన్న తర్వాత ఆలుగడ్డలను పొరపాటున కూడా తినకూడదు.** బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. చికెన్ తిన్న తర్వాత బంగాళదుంప తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. చికెన్ తిన్నాక తేనే తీసుకుంటున్నారా?

**ఇక చికెన్ తిన్న తర్వాత తేనె తీసుకోవడం కూడా మంచిది కాదు** చికెన్ తిన్నాక తేనె తీసుకుంటే కూడా అది జీర్ణ వ్యవస్థను దెబ్బ తీస్తుంది. చికెన్ తో పాటు తేనె తీసుకోవటం ఏ మాత్రం మంచిది కాదు. చికెన్ తినేవాళ్ళు మరీ అతిగా చికెన్ తిన్నా డేంజర్.

ఈ కథనం వైద్య నిపుణుల సలహాలు, ఇంటర్నెట్ లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా రూపొందించబడినది. దీనిని ధ్రువీకరించలేదు.

**చాలామంది చికెన్ ను ఇష్టంగా తింటారు.** ఇక విపరీతంగా ఎప్పుడు పడితే అప్పుడు చికెన్ తినే వాళ్ళు కూడా ఉన్నారు అంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఆదివారం వచ్చిందంటే కోడి మాంసాన్ని ఒక పట్టు పట్టాల్సిందే అటువంటివారు చికెన్ తో పాటు తినకూడని కొన్ని ఆహారాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. చికెన్ తో ఇవి తీసుకోకండి

**చికెన్ లేదా నాన్ వెజ్ ఏదైనా తిన్న తర్వాత పొరపాటున కూడా పాలు తాగకూడదు.** పాలు చికెను కలిపి తీసుకుంటే శరీరంలో టాక్సిన్స్ ఏర్పడి మన జీర్ణ ప్రక్రియ దెబ్బతింటుంది. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం, అల్సర్లు, మలబద్ధకం, చర్మ సమస్యలు కడుపు సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. చికెన్ తో పెరుగు తింటున్నారా?

# షుగర్ ఉన్న వాళ్లు వీటి జోలికి వెళ్లకపోతే బెటర్.. కాదంటే మాత్రం రిస్క్ లో పడినట్టే..!




**డైయాబెటిస్ అదే షుగర్ వ్యాహి అనేది ఇప్పుడు చాలా సాధారణమైన వ్యాధిగా మారింది.** ప్రస్తుతం దేశంలో ప్రతి పది మందిలో ఒకరిద్దరికి షుగర్ వ్యాధి ఉంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్యే అయినా కూడా దీన్ని చాలా తేలికగా తీసుకుంటున్నారు.

షుగర్ ఉన్న వారికి ఏం తిన్నా కూడా రక్తంలో చక్కెరను ఏర్పాటు చేస్తుంది. మధుమేహం రెండు రకాలుగా ఉంటాయి. టైప్ 1, టై 2.. షుగర్ లక్షణాలను బట్టి వారికి టెస్ట్ చేస్తే అది ఏ కేటగిరి అన్నది తెలుస్తుంది. ముఖ్యంగా షుగర్ ఉన్న వారికి ఎప్పుడూ యూరిన్ నడుస్తుంది. అలసటగా ఉంటుంది. దృష్టి లోపం ఉంటుంది.

షుగర్ ఉన్న వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాహార నిపుణుడు నమామి అగర్వాల్ కొన్ని సలహాలు ఇచ్చారు. **ఏ పండ్లు తింటే షుగర్ సమస్య పెరుగుతునందో వెల్లడించారు.** షుగర్ ఉన్న వారు అరటిపండు, ద్రాక్ష, సీతాఫలం, డ్రైఫ్రూట్స్ తినకూడదు. అరటిపండులో ఎక్కువ కార్బోహైడ్రేట్లు అంతకు మిచి చక్కెర స్థాఇ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల సుగరు ఉన్న వారు ఇది తింటే రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. అందుకే డయాబెటిక్ రోగులు అరటిపండ్లను దూరం పెట్టాలని చెబుతుంటారు.

ద్రాక్షలో మ్యాచురల్ షుగర్స్..

ద్రాక్షలో మ్యాచురల్ షుగర్స్ ఉంటాయి. దీనిలో గ్లైసెమిక్ చాలా ఎక్కువగా ఉంటుంది. దానివ్ వల్లే రక్తంలో చక్కెర థాయిని పెంచుతుంది. అందుకే డయాబెటిక్ రోగులు దీన్ని దూరంగా ఉండటం మంచిదని వైద్యులు చెబుతున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు సీతాఫలం కూడా తినకూడదు. సీతాఫలం శరీరంలో ఇన్సులిన్ ని పాడు చేస్తుంది. ఇది కూడా రక్తంలో చక్కెర స్థాయి విపరీతంగా పెంచుతుని. అందుకే ఈ పండుకి సాధ్యమైనంత దూరంగా ఉండాలి.

**షుగర్ ఉన్న వాళ్లు వీటి జోలికి వెళ్లకపోతే బెటర్.. కాదంటే మాత్రం రిస్క్ లో పడినట్టే..!**

ఇక ఖర్జూరం, ఎండు ద్రాక్ష, అత్తిపండ్ల లాంటి డ్రై ఫ్రూట్స్ లో అధిక చక్కెర ఉంటుంది. అందుకే షుగర్ వ్యాధి ఉన్న వారు తినకూడదు. దాని బదులుగా మఖానా తింటే బెటర్. ఏదైనా పండు తినే ముందు డాక్టర్ లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

# సడెన్ కార్డియాక్ డెత్ రిస్క్ తగ్గించే చేపలు.. వారానికి 2 సార్లైనా తినాల్సిందే



**ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చేపల్లో అధికంగా ఉంటాయి.** ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. ధమనులలో ఫలకం పెరుగుదలను తగ్గిస్తుంది.

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వారానికి కనీసం రెండుసార్లు ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన చేపలను తినాలని సిఫార్సు చేస్తోంది. అన్ని చేపలు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలకు మంచి మూలాలు. చేపలలోని ఒమేగా-3, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. **తద్వారా గుండె జబ్బులతో మరణించే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.**

వారానికి కనీసం రెండుసార్లు చేపలు తినడానికి ప్రయత్నించాలి. ఇటువంటి చేపలలో ముఖ్యంగా ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా చేయడం వల్ల ఆకస్మిక కార్డియాక్ డెత్ రిస్క్ తగ్గుతుంది.

అనేక రకాల సీఫుడ్‌లలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు తక్కువ మొత్తంలో ఉంటాయి. **కొవ్వు చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి.** ఇవి గుండెకు చాలా మేలు చేస్తాయి.


చేపల వినియోగం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, కొంతమందికి చేపలు తిన్న తర్వాత అలెర్జీలు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి చేపలను ఎక్కువగా తింటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రోజూ ఈ టైంలో 15 నిమిషాల పాటు ఎండలో నిలబడితే సమృద్ధిగా విటమిన్ డీ!

**ఇంటర్నెట్ డెస్క్: శరీరానికి విటమిన్ డీ ఎంతో అవసరం.** కాల్షియం గ్రహించేందుకు, ఎముకల దృఢత్వానికి విటమిన్ డీ అవసరం. ఇది కండరాలు, నాడుల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అయితే, ఇటీవల కాలంలో అనేక మంది ఇళ్లు, ఆఫీసులకే పరిమితం అవుతుండటంతో విటమిన్ డీ లోపం తలెత్తుతోంది. ఫలితంగా దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు విటమిన్ **డీ లోపం ఉన్న వాళ్లను అనేక శారీరక సమస్యలు వేధిస్తాయి.** నిత్యం నీరసంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు బాధ పెడతాయి. శారీరక శ్రమ లేని సందర్భాల్లో కూడా ఒళ్లంతా నొప్పులుగా, నీరసంగా అనిపిస్తోందంటే విటమిన్ డీ లోపం ఉన్నట్టు సందేహించాలని నిపుణులు చెబుతున్నారు.

ఇక విటమిన్ డీ లోపం సుదీర్ఘకాలం పాటు



కొనసాగితే అనేక సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వారిలో ఒస్టియోపోరోసిస్ వ్యాధి తలెత్తుతుంది. ఎముకలు బోలుగా మారి త్వరగా విరిగిపోతాయి. ఎండ తగలని వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఎక్కువ సేపు ఇళ్లల్లో గడిపే వృద్ధులు, లేదా దీర్ఘకాలిక రోగాలతో ఇంటికే పరిమితమైన వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికం. ఇక ముదురు మేని ఛాయ ఉన్న వారి శరీరంలో విటమిన్ డీ తక్కువగానే తయారవుతుందట. ఇలాంటి వారి చర్మంలో మెలనిన్ అనే పిగ్మెంట్ అధికంగా ఉండటంతో సూర్యరశ్మి తగిలినా కూడా ఆశించిన స్థాయిలో విటమిన్ డీ తయారు కాదట. ఇలాంటి వారు కచ్చితంగా నెలకోసారి విటమిన్ డీ సప్లిమెంట్లు తీసుకుంటే ఎముకల దృఢత్వానికి నిలుపుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

**ఎండలో నిలబడితే విటమిన్ డీ లోపం చాలా వరకూ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.** ముఖ్యంగా ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య కాలం ఇందుకు సరైనదని అంటున్నారు. ఈ సమయంలో కేవలం 15 నిమిషాలు ఎండలో నిలబడితే శరీరానికి తగినంత విటమిన్ డీ లభిస్తుందట. అయితే, స్లీవ్ లెస్ డ్రెస్ షార్ట్స్ వేసుకుని నిలబడి మంచి ఫలితం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

# మీ శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు తరుచుగా ఇలాంటి జబ్బులు వస్తాయి..




**ఎల్లప్పుడు కూడా అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు.** అయితే మనము ఎంత ఆరోగ్యంగా ఉన్నామనేది మన రోగనిరోధక శక్తి పైన ఆధారపడి ఉంటుంది. రోగనిరోధక శక్తి వల్ల వ్యాధులతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది.

అయితే కొంతమందిలో తరచుగా కొన్ని రకాలైనటువంటి జబ్బులు వస్తూ ఉంటాయి. ముఖ్యంగా జలుబు దగ్గు జ్వరం వంటివి తరచుగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. అయితే ఇవి రాకుండా ఉండడానికి రోగనిరోధక వ్యవస్థ మన్నే రక్షిస్తూ ఉంటుంది. **కొన్నిసార్లు రోగినిరోధక శక్తి చాలా తీవ్రమైన వ్యాధులతో కూడా పోరాడడానికి మనకు సహాయపడుతుంది.**

అయితే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉందని తెలుసుకోవడానికి ముందుగా మన శరీరంలో ఎటువంటి సంకేతాలు వస్తాయో తెలుసుకుందాం.. జలుబు దగ్గు- చాలామందిలో తరచుగా జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. అవి నయం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. దీనివల్ల మన రోగనిరోధక శక్తి బలహీ ఉందని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

కొంతమందిలో సంవత్సరానికి 3 నుండి 4 సార్లు జలుబు దగ్గు వస్తున్నట్లయితే అది రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పే తీవ్రమైన అనారోగ్య సమస్యగా మనము పరిగణించవచ్చు. గాయాలు త్వరగా మానవు- తక్కువగా ఉన్న వారిలో ఏదైనా గాయమైనప్పుడు అది మానడానికి చాలా సమయం పడుతుంది. అటువంటి అప్పుడు వీరిలో రోగనీరోధక శక్తి బలహీనంగా ఉందని చెప్పవచ్చు..

**మహిళల్లో అవాంఛిత రోమాలు రావడానికి కారణాలేంటి తెలుసుకుందాం.**


తరచుగా ఇన్ఫెక్షన్లు- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు చిన్న చిన్న ఇన్ఫెక్షన్లు కూడా ఇబ్బంది పడుతూ ఉంటాయి.

ముఖ్యంగా వాతావరణంలో ఏ చిన్న మార్పు వచ్చినప్పుడు కూడా వీరిలో అనేక రకాలైనటువంటి ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముఖ్యంగా చెవి ఇన్ఫెక్షన్, సైనస్ ఇన్ఫెక్షన్ ,యూరిన్ ఇన్ఫెక్షన్ల వంటి రకరకాల ఇన్ఫెక్షన్లు తరచుగా వీరిని ఇబ్బంది పెడుతూ ఉంటాయి.. బలహీనత- కొన్నిసార్లు మనకు ఆహారం బాగా తిన్నప్పటి కూడా ఎటువంటి అనారోగ్య సమస్యలు లేనప్పుడు కూడా బలహీనంగా ఉంటారు. విశ్రాంతి తీసుకున్నప్పటికీ కూడా ఎక్కువగా అలసట బలహీనతగా అనిపిస్తుంది.

**అటువంటి అప్పుడు వారిలో రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పడానికి సంకేతం.** రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా- మనం అనేక రకాల జబ్బుల నుండి ఇన్ఫెక్షన్ల నుండి కాపాడడానికి రోగ నిరోధక వ్యవస్థను పెంచుకోవడం చాలా ముఖ్యం. దీనికోసం మనం పోషకాహారాన్ని తీసుకోవాలి ఇందులో కూం ాగాయలు పండ్లు పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతిని ఇవ్వాలి ముఖ్యంగా వ్యాయామం కూడా చాలా అవసరం విటమిన్ సి తీసుకోవడం వల్ల కూడా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**ధూమపానం మద్యపానం వంటివి కూడా మానివేయడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది.** పైన పేర్కొన్న సమాచారం వైద్య సలహా కాదు. పై సమాచారానికి ఎలాంటి శాస్త్రీయ రుజువులు లేవు. ఈ సమాచారాన్ని లేటెస్ట్ లీ ధృవీకరించడం లేదు. మీకు ఏదైనా అనారోగ్యం తలెత్తితే వెంటనే సర్టిఫైడ్ డాక్టర్ ను సంప్రదించండి

# మీరు ఈ కూరగాయల నీటిని తాగితే, కొవ్వు కాలేయ సమస్య నుండి బయటపడండిజీ తీవ్రమైన సమస్యలను కూడా పరిష్కరిస్తుంది !



**ఫ్యాటీ లివర్‌కు పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?:** ఫ్యాటీ లివర్ అనేది ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. కొవ్వు లిపిడ్లు దాని రోగులలో కాలేయంలో పేరుకుపోతాయి మరియు తరువాత కాలేయ పనితీరును నెమ్మదిస్తుంది.

**ఊబకాయం మరియు మధుమేహంతో బాధపడుతున్న రోగులు ఈ సమస్యకు ఎక్కువగా గురవుతారు.** ఆయిల్, ఫ్రక్టోజ్ మరియు క్యాలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది.

అటువంటి పరిస్థితిలో దానిని నియంత్రించడం మీ ఇష్టం

జీవనశైలి మెరుగుపరచాలి మరియు ఆహారం కూడా మార్చాలి. పచ్చి కూరగాయలు, ముఖ్యంగా పాలకూరను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దీన్ని నియంత్రించుకోవచ్చు. నిజానికి పాలకూర నీళ్లలో ప్రొటీన్లతో పాటు ఐరన్, విటమిన్ ఎ ఉంటాయి. అంతేకాకుండా ఇది క్లెన్సర్‌గా కూడా పనిచేస్తుంది మరియు దాని భేదిమందు లక్షణాల వల్ల అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి కాలేయానికి పాలకూర నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి.

**కొవ్వు కాలేయానికి పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?**

కాలేయంలో నిల్వ ఉన్న కొవ్వును కరిగించడానికి పాలకూర నీరు సహాయపడుతుంది. ఇది మీ కాలేయం యొక్క పనితీరును వేగవంతం చేస్తుంది, ఇది శరీరం యొక్క మిగిలిన విధులను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిజానికి పాలకూర నీరు కాలేయ కణాలలోకి వెళ్లి వాటిని బయటకు పంపుతుంది. అప్పుడు దాని వేడి కొవ్వు లిపిడ్లను కరిగించడంలో సహాయపడుతుంది. ఈ విధంగా ఇది కాలేయ నిర్విషీకరణ ఏజెంట్‌గా పనిచేస్తుంది.

**పాలకూర నీరు ఎలా తాగాలి?**

కొవ్వు కాలేయం కోసం పాలకూర నీరు త్రాగడానికి సరైన మార్గం బచ్చలికూర నీటిని తీసుకొని దానికి కొద్దిగా నల్ల ఉప్పు కలపడం. తర్వాత కొద్దిగా మరిగించి ఈ నీటిని తాగాలి. ఈ నీటిని వేడి చేసిన తర్వాతే తాగాలి. అప్పుడే అది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. ఎందుకంటే ఈ సమయంలో ఇది మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

**ఈ సమస్యలను తగ్గిస్తుంది**

పాలకూర నీరు మీ పొట్టకు చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం మరియు ప్రేగు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తహీనతను నిరోధించే ఐరన్ మరియు కంటి చూపును మెరుగుపరిచే విటమిన్ ఎ కూడా ఇందులో ఉంటుంది.

# 2024 10 లక్షల లోపు బెస్ట్ ఎలక్ట్రిక్ కార్లు ఇవే.. ఫుల్ ఛార్జింగ్‌పై 365 కిలోమీటర్ల ప్రయాణం!




దేశంలో పెట్రో, డీజిల్ ధరలు పెరిగిన విషయం తెలిసిందే. వాహనదారులకు ఇది పెను భారంగా మారింది. దీంతో ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి కనబర్చుతున్నారు.

రోజురోజుకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుత పండుగ సీజన్ కాబట్టి చాలామంది కొత్త ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తుంటారు. అయితే బడ్జెట్ రూ.10 లక్షల వరకు మాత్రమే ఉంటే.. ఈ కార్లు బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు.

టాటా మోటార్స్ కంపెనీకి చెందిన టాటా టియాగో ఎలక్ట్రిక్ కారు ధర రూ.7 లక్షల 99 వేల (ఎక్స్‌షోరూం) నుండి ప్రారంభమవుతుంది. టాప్ వేరియంట్ ధర రూ.11 లక్షల 49 వేలు (ఎక్స్‌షోరూం). ఈ కారు ఫుల్ ఛార్జింగ్‌పై 275 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయొచ్చు. 0 నుండి 60కి స్పీడ్ చేరుకోవడానికి 5.7 సెకన్లు పడుతుంది. చైనాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ ఎంజీ మోటార్‌కు చెందిన ఎలక్ట్రిక్ కారువిండ్‌సోర్ ఈవీ. ఈ కారు ధర రూ.9.90 లక్షల (ఎక్స్‌షోరూం) నుంచి ప్రారంభమవుతుంది. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే సుమారు 331 కిలోమీటర్లు ప్రయాణించగలదు. ఈ కారులో సింగల్ ఎలక్ట్రిక్ మోటార్‌ను అమర్చారు. ఇది 38 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్ ఆధారంగా పనిచేస్తుంది. అక్టోబర్ 12 నుంచి డెలివరీలు మొదలయ్యాయి. టాటా పంచ్ ప్రారంభ ధర రూ.9,99,000 (ఎక్స్‌షోరూం) నుండి ప్రారంభమవుతుంది. టాప్ వేరియంట్ ధర ర ూ. 14,29,000 (ఎక్స్‌షోరూం)గా ఉంది. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 365 కిలోమీటర్ల వరకు డ్రైవింగ్ చేయొచ్చు. ఈ కారు 0 నుండి 100 వరకు వేగవంతం కావడానికి 9.5 సెకన్లు పడుతుంది. రోహిత్‌ను తప్పుపట్టలేం.. ఓటమిలో వారి పాత్ర కూడా ఉంది: కివీస్ మాజీ పేసర్

ఎంజీ కామెట్ ధర రూ.6,99,000 (ఎక్స్‌షోరూం) నుండి మొదలవుతుంది. ఇందులో 17.3 లిథియం ఐయాన్ బ్యాటరీని ఇచ్చారు. సింగిల్ ఛార్జ్‌తో 230 కిలోమీటర్లు వెళ్లొచ్చు. 0-100 శాతం ఛార్జింగ్‌కు 7 గంటల సమయం పడుతుంది. వెయ్యి కిలోమీటర్ల ప్రయాణానికి కేవలం రూ.519 మాత్రమే అవుతుందని కంపెనీ చెబుతోంది.

# రోగాలన్నీ మటుమాయం చేసే పవరున్న చెట్టు.. సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని



**దీన్ని మారేడు అంటారు. ఇది నీటిని శుద్ధి చేస్తుంది.** కీళ్ల సంబంధ వ్యాధులను, విరేచనాలను తగ్గిస్తుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను వృద్ధిచేస్తుంది.

**శరీర దుర్వాసనను తగ్గిస్తుంది.** అనేక ఔషధాల తయారీలో ఉపయోగపడుతుంది. సూక్ష్మక్రిమి సంహారిణిగా బాగా పని చేస్తుంది. మారేడు దళము గాలిని, నీటిని దోష రహితము చేస్తుంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, వేళ్ళు, ఆకులు, పూవులు అన్నీ కూడా ఔషధములుగా ఉపయోగపడతాయి. అతిసార వ్యాధికి దీని పండ్ల రసాయనం చాలా మంచి మందు. ఆయుర్వేదములో వాడు దశమూలములలో దీని వేరు ఒకటి. మొలలకు ఇది మంచి ఔషధము. మెంతిపొడితో కలిపి తీసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీని ఆకుల రసము షుగర్ వ్యాధి నివారణకు చాలా మంచిది.

మారేడు పండ్ల వాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. **దీనిని శరీరానికి చల్లదనాన్నిచ్చే గుణం ఉంది.** అలాగే విరేచనకారిగా కూడ పనిచేస్తుంది. సగం పండిన పండు జీర్ణ శక్తిని పెంచుతుంది. బాగా పండిన పండులోని గుజ్జు రోజూ తింటే దీర్ఘకాలికంగా మలబద్ధ సమస్యతో సతమతమయ్యే వారికి ఎంతో ఉపయోగపడుతుంది. మారేడు గుజ్జుని పాలు, పంచదారతో కలిపి తీసుకుంటే వేసవి పానీయంగా కూడా బావుంటుంది. ప్రేగులను శుభ్రపరచడమే కాకుండా, వాటిని శక్తివంతంగా కూడా తయారుచేస్తుంది. మారేడులో ఉన్న విచిత్రం ఏమిటంటే బాగా పండిన పండు విరేచనకారిగా ఉపయోగపడితే, సగంపండిన పండు విరేచనాలు ఆగటానికి ఉపయోగపడుతుంది. జిగురు విరేచనాలవుతున్నా సగం పండిన మారేడు పండు ఎంతో ఉపకరిస్తుంది. విరేచనాలు తగ్గడానికి గుజ్జుగా కంటే ఎండబెట్టి, పొడుము గా చేసినది బాగా ఉపకరిస్తుంది.

**మారేడు ఆకుల కషాయాన్ని కాచుకుని తాగితే హైపవర్ ఎసిడిటీ లాంటి గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గుతాయి.** మారేడు ఆకుల కషాయాన్ని నువ్వుల నూనెతో కలిపి కాచి, దానిని తలస్నానానికి ముందుగా రాసుకుంటే తలస్నానం చేసిన తర్వాత జలుబు, తుమ్ములు వచ్చేవారికి బాగా ఉపయోగపడుతుంది. బిల్వ ఆకులు జ్వరాన్ని తగ్గిస్తాయి. బిల్వ ఆకుల కషాయము తీసి అవసరము మేరకు కొంచం తేనె చుక్కలు కలిపి తాగితే జ్వరము తగ్గుతుంది. కడుపు లోను, పేగులలోని పుండ్లు తగ్గించే శక్తి బిల్వ ఆకులకు, ఫలాలకు ఉన్నది. మలేరియాను తగ్గించే గుణము బిల్వ ఆకులకు , ఫలాలకు ఉన్నది. బిల్వ ఫలం నుండి రసం తీసి దానికి కొద్దిగా అల్లం రసం కలిపి తాగితే రక్తసంబంధిత ఇబ్బందులనుండి ఉపశమనం కలుగుతుంది. బిల్వ వేరు, బెరడు, ఆకులను ముద్దగా నూరి గాయాల మీద అద్దితే త్వరగా మానుతాయి. క్రిమి, కీటకాల విషానికి విరుగుడుగా పనిచేస్తుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# గర్భాశయానికి గండం!




గ్రామీణ మహిళల్లో ఉండే అవగాహన లేమి.. గర్భాశయానికి గండంగా మారుతున్నది. శస్త్రచికిత్సతో గర్భాశయాన్ని తొలగించుకుంటున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. దేశవ్యాప్తంగా దాదాపు ఐదుశాతం మంది మహిళలు.. రకరకాల కారణాలతో తమ గర్భాశయాన్ని తొలగించుకున్నట్లు తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. అవగాహన లేమి, నిరక్షరాస్యతతోపాటు దవాఖానల ధనదాహం కూడా ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. ముంబయిలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, న్యూఢిల్లీకి చెందిన పరిశోధకులు.. కుటుంబ ఆరోగ్య సర్వేలో నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామీణ–పట్టణ ప్రాంతాల్లో 25 నుంచి 49 ఏండ్ల మధ్య వయసు గల 4.5 లక్షల మంది మహిళలను పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను జర్నల్ ఆఫ్ మెడికల్ ఎవిడెన్స్‌లో ప్రచురించారు. ఈ అధ్యయనం ప్రకారం.. 25 %–% 49 ఏండ్ల వయసుగల ప్రతి 100 మంది భారతీయ మహిళల్లో ఐదుగురు గర్భాశయ శస్త్రచికిత్స చేయించుకున్నారని తేల్చారు. వీరిలో అత్యధికంగా వ్యవసాయరంగంలో పనిచేసే మహిళలే 32 శాతం ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు బీహార్‌లో గర్భాశయ శస్త్రచికిత్స రేట్లు అధికంగా ఉన్నాయని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ఇందుకుగల కారణాలు వెల్లడిస్తూ.. 'తక్కువ ఆదాయ వర్గాల్లోనే ఈ గర్భాశయ తొలగింపు శస్త్రచికిత్సలు అత్యధికంగా జరిగాయి. రుతుక్రమంపై ఉండే అపోహలు, జననేంద్రియ వ్యవస్థపై అవగాహన లేకపోవడం, శుభ్రత పాటించకపోవడం లాంటివి.. గ్రామీణ మహిళల్లో గర్భాశయ అనారోగ్య సమస్యలకు మూలకారణంగా తెలుసుకున్నారు. దాంతో.. తప్పని పరిస్థితుల్లో శస్త్రచికిత్స ద్వారా గర్భాశయాన్ని తొలగించుకుంటున్నారని అధ్యయనకారులు వెల్లడించారు. చాపకింద నీరులా విస్తరిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి బయటపడటం, రుతుస్రావం సమయంలో నొప్పిని నివారించడంతోపాటు ప్రసవం తర్వాత గర్భాశయాన్ని ఉపయోగంలేని అవయవంగా చూడటం కూడా.. వీరిని శస్త్రచికిత్స వైపు మళ్లిస్తున్నది. మరో ముఖ్యవిషయం.. ఈ శస్త్రచికిత్సల్లో మూడింట రెండు వంతులు ప్రైవేట్ హాస్పిటల్స్‌లోనే జరిగాయట. ఆయా దవాఖానల లాభాపేక్ష కూడా శస్త్రచికిత్సలు పెరగడానికి కారణమని పరిశోధకులు తెలుసుకున్నారు. గ్రామీణ మహిళల్లో లైంగిక–పునరుత్పత్తి వ్యవస్థపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉన్నదని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో పనిచేసేవారి ఆరోగ్య సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# తర్వాత చూద్దాంలే అనుకుంటే




టైమ్‌పాస్‌కి మాత్రమే కాకుండా అన్ని అవసరాలకు తగిన కంటెంట్‌ని యూట్యూబ్‌లో నిత్యం చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు చూడటానికి టైమ్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తారు? ఆయా వీడియోలను లింక్‌లను కాపీ చేసి విండోస్ ఉన్న స్టిక్కీ నోట్స్‌లోనో.. మరెక్కడైనా సేవ్ చేసి పెట్టుకుంటున్నారా? అంత కష్టపడక్కర్లేదు. యూట్యూబ్ ప్రత్యేకంగా 'వాచ్ లేటర్' అనే ఫీచర్‌ను అందిస్తున్నది. చాలామంది పెద్దగా గమనించరు. దీంతో చాలా సులభంగా వీడియోలను బుక్ మార్క్ చేసి పెట్టుకోవచ్చు. డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్‌లో ఈ ఫీచర్‌ను సులభంగా ఉపయోగించవచ్చు. సేవ్ చేయాలనుకున్న వీడియోను ఓపెన్ చేసిన తర్వాత కనిపించే మూడు చుక్కల ఐకాన్ (మెనూ)పై క్లిక్ చేసి 'సేవ్ టు ప్లేలిస్ట్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడ 'వాచ్ లేటర్ చెక్ బాక్స్‌ను ట్యాప్ చేయడం ద్వారా ఆ వీడియోను సేవ్ చేసుకోవచ్చు. ఇలాగే, మొబైల్ యాప్‌లో కూడా 'సేవ్' బటన్ ట్యాప్ చేసి 'వాచ్ లేటర్' ఎంపిక చేయడం ద్వారా వీడియోలు జాబితాలో చేరతాయి. ఇలా సేవ్ చేసిన వీడియోలను 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌లో చూసేందుకు డెస్క్‌టాప్‌లో ఎడమవైపు ఉన్న హెూంబర్గర్ మెనూలో 'వాచ్ లేటర్' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. మొబైల్ యాప్‌లో, హెూంపేజీలో కింద ఉన్న లైబ్రరీ ట్యాబ్ ద్వారా 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌కు చేరుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులకు వీడియోల లింక్‌ను కాపీ చేసి భద్రపర్చుకోవాల్సిన అవసరం ఉండదు.

# చైనాలో మరో మహమ్మారి
## హెచ్‌ఎంపీవీ లక్షణాలు, నివారణ చర్యలు ఇవే



ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారికి పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో ఇప్పుడు మరో వైరస్ వ్యాప్తి కలవరానికి గురిచేస్తోంది. ప్రస్తుతం అక్కడ హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందిందని, కొవిడ్ వెలుగులోకి వచ్చిన సరిగ్గా ఐదేండ్ల తర్వాత మరో ప్రమాదకర వైరస్ వ్యాప్తి చెందుతున్నదని స్థానిక, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ వైరస్ బారినపడి అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో చేరుతున్నట్లు సమాచారం. హెచ్‌ఎమ్‌పీవీతోపాటు ఇన్‌ఫ్లూయెంజా ఏ, మైకోప్లాస్మా, నిమోనియా, కొవిడ్ –19 వైరస్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించినట్లు పలువురు నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే, దీనిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, ఎలా వ్యాపిస్తుంది, నివారణ చర్యలు వంటి విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### కొవిడ్ తరహా లక్షణాలే

ఈ వైరస్ సోకిన వారిలో కొవిడ్ తరహా లక్షణాలే కనిపిస్తాయని తెలిసింది. దగ్గు, జ్వరం, ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఈ వైరస్ సోకిన వారిలో ప్రధానంగా కనిపిస్తుంటాయి. వైరస్ తీవ్రమైతే బ్రోన్కైటిస్, న్యుమోనియా వంటి సమస్యలకు దారితీస్తుంది. మూడు లేదా ఆరురోజుల వరకూ లక్షణాలు ఉంటాయి. ఇన్‌ఫెక్షన్ తీవ్రతను బట్టి లక్షణాలు వేర్వేరు వ్యవధిలో ఉంటాయి. కరోనా మాదిరిగానే ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ ఈజీగా సోకుతుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వాళ్లపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ వైరస్ దరి చేరకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. చేతులను తరచూ సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోరు, ముక్కును కప్పుకోవడం.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రద్దీ ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండడం వంటివి తప్పనిసరిగా పాటించాలి. తద్వారా వైరస్ వ్యాప్తిని కాస్తమేర కట్టడి చేసే అవకాశం ఉంటుంది.

# మీరు తీసుకున్న తీర్మానాలు
# ఎంతవరకు ఫాలో అయ్యారు ఈ ఏడాది మాత్రం ఈ మిస్టేక్స్ వద్దు



స్మోకింగ్‌కు దూరం, మందుకు రామ్‌రామ్, వాకింగ్‌కు జై, డైటింగ్‌కు సై.. పక్షం రోజుల క్రితం పార్టీ చేసుకుంటూ తీసుకున్న తీర్మానాల సంగతేమిటి? ఓ అంచనా ప్రకారం.. ఇరవై ఐదు శాతం మంది జనవరి చివరి వరకు మాత్రమే కొత్త సంవత్సర తీర్మానానికి కట్టుబడి ఉంటారు. తొలివారంలోనే చేతులెత్తేసేవారు నలభై ఎనిమిది శాతం. ఒక్కోనెల గడిచేకొద్దీ.. ఎంతో కొంతమంది అస్త్ర సన్యాసం చేస్తారు. డిసెంబరు–2023 వరకూ అంతే ఉత్సాహంగా, అదే పట్టుదలతో కట్టుబడి ఉండేవారు ఎనిమిది శాతమే. ఆ కొద్దిమందిలో మీరూ ఉండాలనుకుంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. పెద్ద లక్ష్యాలను చిన్నగా విభజించుకోండి. ఏడాదిలో పది కేజీల బరువు తగ్గాలన్న తీర్మానం మంచిదే. కానీ, దాన్ని పది ముక్కలు చేసుకుని.. నెలకు ఒక కేజీ తగ్గినా చాలని అనుకుంటే.. తేలిక అవుతుంది. ఒక నెల కుదరకపోయినా, ఇంకోనెల సాధిస్తాం. ఏడాది చివరికి ఏడెనిమిది కిలోలు వదిలించుకోవడం ఖాయం. కోటీశ్వరుడు కావాలనే కోరిక కాదనలేనిదే. కానీ, వంద లక్షలు పోగైతేనే కోటి అవుతుంది. కాబట్టి, నెలనెలా ఎంత పొదుపు–మదుపు చేయాలనే విషయంలో స్పష్టత పెంచుకోండి. గాలిమేడలు వద్దు. సిగరెట్ మానేయాలన్న నిర్ణయానికి అభినందనలు. ఆ ప్రయత్నంలో చిన్నచిన్న వైఫల్యాలు ఎదురైనా పట్టించుకోకండి. ఉదాహరణకు కొంతమంది.. స్నేహితుల బలవంతంతోనో, వ్యసనం తాలూకు బలహీనత కారణంగానో.. సిగరెట్ ముట్టిస్తారు. ఎలాగూ మళ్లీ మొదలుపెట్టాం కదా అని.. పాత అలవాటే కొనసాగిస్తారు. ఇది తప్పు. ఆ అనుభవాన్ని పాఠంలా మాత్రమే తీసుకోవాలి. పట్టుదలతో ముందుకెళ్లాలి. మనసు చాలా శక్తిమంతమైంది. ఆ శక్తిని పాజిటివ్ ఎనర్జీగా మార్చుకోండి. మీ సంకల్పబలాన్ని పెంచుకోండి. ఆ ప్రయత్నంలో ధ్యానం ఎంతో ఉపయోగపడుతుంది. రోజూ ఓ పది నిమిషాలు మీ ఆలోచనలను గమనిస్తూ కూర్చోవడమే ధ్యానం. దీనివల్ల మీరు వేరు, మీ ఆలోచనలు వేరు అన్న ఎరుక సాధ్యం అవుతుంది. తీర్మానానికి కట్టుబడి ఉండాలన్న పట్టుదల పెరుగుతుంది. పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలనుకోవడం మంచి తీర్మానమే. అంతలోనే, 'నాకు సమయం లేదు', 'పుస్తకం చదివితే కంటికి శ్రమ', 'పుస్తకాల రేట్లు బాగా పెరిగిపోయాయి', 'అయినా చదవదగిన పుస్తకాలు ఎక్కడొస్తున్నాయి?'.. తరహా సాకులతో ఓ మంచి అలవాటును మూలనపడేయకండి. ఏ వాకింగ్‌లోనో ఆడియో బుక్స్ వినండి. ధర ఎక్కువనిపిస్తే సెకండ్స్‌లో ప్రయత్నించండి. కొత్త పుస్తకాలలో సరుకు లేదనిపిస్తే.. క్లాసిక్స్ ఎంచుకోండి. మనసుంటే మార్గం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఎవరో ఒకరి మద్దతు అవసరం అవుతుంది. నిపుణుల సలహా తప్పనిసరి కావచ్చు. బరువు తగ్గే విషయంలో డైటీషియన్ అభిప్రాయం తీసుకోండి. వ్యసనాలు వదలకపోతే మానసిక నిపుణులను సలహా అడగండి. తీర్మానం అమలులో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు.. ఫ్యామిలీ డాక్టర్‌తో మాట్లాడండి. స్నేహితులు, బంధువులు, కొలీగ్స్‌లో మీలాంటి తీర్మానమే తీసుకున్న వాళ్లు కొందరైనా ఉంటారు. అంతా కలిసి ఓ వాట్సాప్ గ్రూప్ ప్రారంభించండి. లక్ష్యాలు, గెలుపులు, సవాళ్లు ..మనసులోని భావాలన్నీ పంచుకోండి. చివరగా ఒక మాట. మీ పరిధిలోలేని విషయాల జోలికి వెళ్లకండి. ఫలానా అమ్మాయిని ప్రేమించాలనో, పెండ్లి చేసుకోవాలనో తీర్మానిస్తే మూర?త్వమే అవుతుంది. మీ తీర్మానం మరొకరి జీవితాన్ని ప్రభావితం చేయలేదు.

# జాయ సేనాపతి

జరిగిన కథ : అది మువ్వ మరణించిన రోజు. ఆ విషాదాన్ని తట్టుకుంటూనే తలగడదీవి చేరాడు జాయపుడు. పృథ్వీశ్వరుడు ద్వారంవద్దే నిలిచి.. అనుమకొండ నుంచి వచ్చిన లేఖను చూపాడు. అసలే మువ్వ మరణంతో దిమ్మెరబోయిన జాయచోడుడు.. ఇక క్షణం ఆగలేదు. విక్రమతో కలిసి గిరుక్కున వెనుదిరిగాడు. చీకట్లో అలా అలా.. నడిచి నడిచి ఊర్లు దాటారు. అప్పుడు వినిపించింది.. దప్పు చప్పుడు. అది సూరప్పడి దప్పు. ఇక్కడెక్కడో.. ఏ ఊరు ఇది?! ఇక్కడున్నాడేమిటి? ఆవలగా మిణుకుమిణుకు అంటున్న దీపాల కదలికలు. కాస్త అవతలగా కృష్ణమ్మ నిద్రలో గురక లాంటి మెలమెల్లని గలగలలు. నడుస్తూనే చుట్టూ పరికిస్తూనే ఆ దప్పుశబ్దం వైపుగా నడిచాడు. దగ్గరయ్యాక సూరపను గుర్తించి.. ఆశ్చర్యంగా నిలబడిపోయాడు. అది ఓ పంచములవాడ పొలిమేరలోని తాడితోపు. ఓ తాడిచెట్టు కింద కూర్చుని ఉన్నాడు సూరప. ఒంటిపై వస్త్రం లేదు. కేవలం మొలకు ఓ గోచిగుడ్డ. ఆ దట్టమైన చీకటిలో ఒంటరిగా చెట్టుకు జారగిలబడి అత్యంత విషాద

### రాగాలను వాయిస్తున్నాడు మంద్రంగా..

ఇద్దరూ ఒక్కసారే ఒకరినొకరు చూసుకున్నారు. చటుక్కున లేచి నిలబడ్డాడు సూరప. "దేవరా దండాలు! సావీ దండాలు! ఈ యదవ ఈడ ఉండాడని వచ్చారా దేవరా!" ఘొల్లుమన్నాడు. జాయచోడుడు వెలనాడు విడిచి వెళ్లిపోతున్నాడని అతనికి తెలియదు కదా! "నువ్వేమిటి.. ఇక్కడ?? సరే సరే అసలు సంగతి చెప్పు.. అనుమకొండ వెళ్లావా? రాజాస్థానానికి వెళ్లావా? నాలేఖ చూపావా? రాజాస్థానంలో దప్పుప్రదర్శన చేశావా? పెద్దలంతా ఏమన్నారు? మెచ్చుకున్నారా? బావగారు.. అదే మహామండలేశ్వరులు నీ కళను విని ఏమన్నారు..?"ప్రశ్నల వర్షం. దేనికీ జవాబు చెప్పలేనట్లు జాయపుని పాదాలవద్ద కుప్పకూలిపోయి.. ముఖాన్ని చేతులతో కప్పుకొని కుళ్లికుళ్లి ఏడవసాగాడు. మ్రాన్పడిపోయాడు జాయపుడు. శుభవార్త కాదు.. ఏదో ఘోరం జరిగినట్లుంది. లేపి భుజాన చేయివేసి లాలనగా అడిగాడు. "ఏమైంది.. చెప్పు. దేనికైనా.. ఏ మాట వినడానికైనా సిద్ధపడి ఉన్నాను. చెప్పు చెప్పు.." చెప్పలేనట్లు మరికాసేపు ఏడ్చి తెప్పరిల్లి లేచి మళ్లీ జాయపుని పాదాలవద్ద కూలబడి చెప్పాడు. "తమరి లేఖ సూసి నన్ను సాదరంగా రానిచ్చారు. కళామండపమంట. ఆడ.. పెద్దోళ్ల ముందు నేను దప్పు వాయిస్తన్నాను. మీమీద గురితో నన్ను వాయించమన్నారు కానీ.. ఆళ్లంతా నన్ను రోతగా చూస్తన్నారు. నన్ను, నా దప్పువాదనను ఏమాత్రం ఒప్పుకొనే ధోరణి ఆళ్ల ముఖాల్లో కనపడ్డంలేదు. ఇష్టంలేనట్టు.. అసలు ఆళ్లకు సంగీతమే తెలియనట్లు కూకున్నారు. నన్ను గౌరవించడం సంగతి దేవుడెరుగు.. అసలు ఇనడమే లేదు. నాలో ధైర్యం తగ్గిపోతాంది. దప్పు శ్రుతి తప్పుతాంది. సరిగ్గా అప్పుడే ఆ దేవుడు.. ఆ పెద్దాయన లోపలికొచ్చారు. ఆయన యంట వచ్చినోళ్ల పొగడ్తలతో దప్పు ఆపేశాను. అప్పుడే ఎవురో నా కాడికొచ్చి.. 'కాసేపు నీ దప్పు ఆపరా మాదిగ యధవా! శవాల ముందు వాయించే దప్పు.. రాజనగరిలో మహామండలేశ్వరుల ముందు.. మాబోటి మహావిద్వాంసుల ముందు వాయిస్తావా!? ఎంత ధైర్నం.. సావడానికే ఇక్కడికి వచ్చావ్. ఆపెహే!' అన్నాడు. అట్టాంటోళ్లు సాధారణంగా నా బోటోడితో మాట్టడానికే ఒప్పుకోరు. అట్టాంటిది.."

### "సరే సరే.. ఆయన.. మహామండలేశ్వరులు..

వారేమన్నారు??". జాయపునిలో ఆశ్చర్యం, దిగ్భ్రమ కలసిన అసహన కెరటాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. "ఆ సావి దేవుడు మారాజా! కానీ, ఆ దేవుడుగోరు కూడా నన్ను కనికరించలేదు. పొమ్మన్నాడు.. 'బయటకు పో.. ఇది రాజాస్థానం. ఇక్కడ గొప్పగొప్ప విధ్వాంసులకే గౌరవం. దప్పు ఇక్కడ వాయించడానికి సరిపోదు. చాటింపుకు, శవాల కాడ వాయించుకో.. పోపో!' అన్నారు సావి.." ఖంగుతిన్నట్లు కొయ్యబారిపోయాడు జాయపుడు. బోరున విలపిస్తున్నాడు సూరప. మళ్లీ చావుదెబ్బ. గొడ్డలితో గుండెపై నరికారు. నరికింది ఎవరోకాదు. బావగారు! అంటే సాక్షాత్తూ దేవుడు!! విక్రమపై వాలిపోయాడు జాయపుడు. అప్పుడు తడిశాయి కళ్లు. తొలిసారి.. బావగారిపై.. నమ్ముకున్న దేవుడే అవమానించినట్లు.. కోపంతో శరీరం వణికింది.

సూరప దప్పు తీసుకుని మెల్లగా వాయించసాగాడు.

చివ్వున కదిలి భుజానున్న ఉత్తరీయం నడుముకు కట్టుకుని స్థానకం తీసుకుని కాలు కదిలించాడు. తలపైకెత్తి రుద్రదేవునికి నమస్కరించి కాలు కదిలించాడు. జాయపుని శరీరభాష గుర్తించిన సూరప నిలబడి ఆయన నృత్త కదలికలకు అనుగుణంగా దప్పు వాయించసాగాడు. ఇద్దరు కళాకారులు తీవ్ర అవమానభారంతో, దుఃఖ భాజమైన మనస్సుతో, విషాద హృదయాన్ని రసావిష్కరణ జరిపితే.. ఆ నృత్తం, తదనుగుణమైన దప్పువిన్యాసం ఎలా ఉంటుందో ఆ అర్ధరాత్రి కటికచీకటిలో.. పైన చంద్రుడు, దగ్గరగా కృష్ణమ్మ, ఆవలగా సముద్రుడు మౌనంగా సజలనయనాలతో వీక్షించారు. ఆ అద్భుత విషాద తాండవ నృత్తవిన్యాసాలకు ఆ రుద్రదేవుడే స్పందించాడా అన్నట్లు అప్పటికప్పుడే చిన్నపాటి వర్షం ఇద్దరినీ తడిపిపోయింది. ఆ వర్షంలో ఆ అలా దప్పు మోగుతూనే ఉంది.. గజ్జెలు లేని పాదాలు తాండవ నృత్తమాడుతూనే ఉన్నాయి. ఆడిఆడి వర్షంలో తడిసి తడిసి అక్కడే కుప్పకూలిపోయాడు జాయపుడు.

### 'ఎంత అవమానం చేశారు బావగారూ!'..


అయితే, గణపతిదేవునితో తను చెప్పమన్న ఒక్కమాట సూరప్పడు చెప్పలేదని జాయపునికి తెలియదు. మర్నాడు ఉదయానికి మొదటి రాజసత్రం వద్దకు చేరాడు జాయపుడు. ధనదుపురానికి, అనుమకొండకు మధ్య పాతిక రాజసత్రాలున్నాయి. అవి కాకతీయ రాజవంశాల వారికి మాత్రమే పరిమితం. చిందరవందరగా ఉన్న తలకట్టు.. అసహ్యంగా పెరిగిన గడ్డం.. బురదలో నృత్తం తొక్కాడేమో.. మట్టి కొట్టుకుపోయిన కంచుకం, పంచె, ఉష్ణీషం.. మొత్తంగా పరమ అసహ్యంగా ఉన్న జాయపుణ్ని చూసి.. రాజసత్రం నిర్వాహకుడు జాలయ అలా ఉండిపోయాడు.

### జాలయ ముఖకవళికలు గుర్తించిన జాయపుడు..

"కాస్త విశ్రాంతి తీసుకుంటాను. మంగళవాడిని పిలిపించు.." అంటూనే తల్పంపై వాలిపోయాడు. క్షౌర సంస్కారంతో కాస్త ఊపిరి తీసుకుని తిరిగి బయల్దేరుతున్న జాయపునితో అన్నాడు జాలయ.. "పై సత్రంవద్దకు తమరికి కొత్తదుస్తులు సిద్ధం చెయ్యమని వార్త పంపాను దేవరా.." తిరిగి చూసి ఆప్యాయంగా నవ్వి విక్రమను అధిరోహించాడు. మరి నాలుగురోజుల తర్వాత అనుమకొండ చేరాడు. అప్పటికి గూడుకట్టుకున్న విషాదం గుమ్మనంగా లోలోన ఘనీభవించింది. ప్రదేశం మారడంతో కాస్త వాన వెలసినట్లు తెరిపిన పడినట్లయ్యింది. సైనిక స్వాగతంతో మరికాస్త తేరుకున్నాడు. పుర నివాసం. మర్నాడు తన పురనివాసం ముందు నిలబడి మొత్తంగా పైనుంచి కిందికి చూసుకున్నాడు. దాని కింది భాగమంతా వెలనాడు మండలేశ్వరుని కార్యాలయం. ఈ మధ్యకాలంలో వెలనాడు మండలాధికారుల కార్యకలాపాలు ఎక్కువకావడంతో మరిన్ని నియోగాలు వచ్చాయి. కానీ, మొదటి అంతర్వులో అతని నివాసం మాత్రం అలాగే ఉంచారు. అంతా తిరిగి చూసుకున్నాడు. తర్వాత రాజప్రాసాదం, నియోగాలు, రాజనగరి.. అంతా తిరిగాడు. రాజప్రాసాదపు రూపురేఖలు మారాయి. రాజనగరిలో కూడా ఎంతో మార్పు.. వీధులు చూస్తూ ఆ ఇల్లు.. గతంలో ఇంద్రాణి వాళ్ల ఇల్లు ఉన్న వీధిలోకి మళ్లబోతూ ఆగి మరోవైపు వెళ్లాడు. ఎదురొచ్చిన వారంతా కొత్తగా కనిపిస్తున్నారు. ఒక్కరో ఇద్దరో పాతవాళ్లు. వాళ్లు కూడా కుశలప్రశ్నలు వేశారు వాళ్ల ధోరణిలో. "జాయసేనానీ.. ఏమిటి.. వెలనాడు వెళ్లాక కాస్త ఒళ్లు చేశారే?!". "కాస్త ముదురు తేలారు.." అంటూ జాయపుణ్ని కొత్తగా చూడసాగారు. పరిపాలనా భవనాలు కూడా కొత్తవి కనిపించాయి. కొత్తనియోగాలు, అధికారులు, మంత్రులు, మహామంత్రులు, సేనానులు, దళపతులు, సైన్యాధ్యక్షులు.. ఒకరేమిటి.. పరిచారికలు, కంచుకీలు, ప్రతీహరులు, కాపలా భటులు.. వేగులు కూడా చాలామంది మారిపోయారు. అక్కడక్కడా పాతముఖాలు కనిపిస్తున్నాయి. కానీ, జాయసేనాని, జాయ చమూపతి, జాయ గజసాహిణి, జాయచోడుడు, జాయ చోడదేవుడు.. ఏ పేరు ఉచ్చరించినా విన్నపేరులా గుర్తుపట్టి ఆత్మీయంగా, అత్యంత వినయవిధేయతలతో, రెప్పవేయని ఆశ్చర్యంతో.. కొత్తవాళ్లు నిబిడాశ్చర్యంతో నోర్లు వెళ్లబెట్టి.. పాతవాళు

మధురస్మృతుల మాధుర్యచూపులతో..

తర్వాత గణపతిదేవుడు వచ్చారని తెలిసినా ఆయనను కలవలేదు. సూరప్పడి అవమానం తనదిగా భావించి.. గణపతిదేవునిపై కలిగిన కోపం ఆయనను కలవకుండా చేసింది.ఓ సాయంత్రం కళామందిరానికి వెళ్లాడు. దూరం నుంచే కళాత్మక పరిమళం! ఆత్మీయబంధం!! ఉద్వేగం హెచ్చింది. గబగబా వెళ్లబోయి సూరప్పడికి జరిగిన అవమానం ఇక్కడే కదా.. అని గుర్తొచ్చి మెల్లగా, మౌనంగా వెళ్లాడు లోపలికి. ఊహాతీతంగా లోపల నాట్యప్రదర్శన.. జాయచోడుని నృత్తరీతులతో లాస్య నృత్తం ప్రదర్శిస్తున్నది లలితాంబ. ఆశ్చర్యంగా చూస్తూ మరికొన్ని అడుగులు వేశాడు. జాయచోడుణ్ని ఆమె చూడటం ఏమిటి.. నృత్తం ఆపడం ఏమిటి.. అందరూ తలతిప్పి జాయచోడుణ్ని చూడటం, గుర్తించడం ఏమిటి!? అన్నీ ఒకేసారి జరిగాయి. మందిరమంతా కోలాహలం.. ఉత్సాహ ఉద్వేగాల పరవళ్లు. ఖంగుతిన్నాడు జాయచోడుడు. అంతా చుట్టుముట్టడంతో ఉక్కిరి బిక్కిరయ్యాడు. అక్కడున్నవారిలో ముప్పాతిక ముప్పంతులమంది అతనికి పూర్తిగా కొత్త. అయితే జాయచోడుడు వెలనాడు మండలేశ్వరునిగా అక్కడ నిర్మించిన కూసెనపూండి కళాక్షేత్రం, కళాయుద్ధం ద్వారా మతఘర్షణలను నివారించి విజయం సాధించడం.. రెండూ సామాన్య విషయాలు కాదు. ఎవరెవరో ముందుకొచ్చి చేతులు పట్టుకోవడం.. వంగి నమస్కరించడం.. ఏదేదో పొగడటం.. ఏవేవో గుర్తు చేయడం.. తమను తాము పరిచయం చేసుకోవడం.. వాళ్ల రచనలను ఉటంకించడం.. వాళ్ల నాట్య, నృత్త, నృత్యాలను చెప్పుకోవడం.. జాయచోడుని ఇబ్బంది గుర్తించిన లలితాంబ ముందుకొచ్చి అందరినీ నిలువరించి ఒక్కొక్కరినీ ఆయనకు పరిచయం చేయసాగింది. అది అందరికీ ఎంతో బాగున్నా.. జాయచోడుని ముఖ కవళికలు చూస్తుంటే అసలు వింటున్నాడో లేదోనని వారంతా భావిస్తుండగా.. జాయచోడుడే లలితను మెల్లగా అడిగాడు. "లలితా.. మహామండలేశ్వరులు.. అదే బావగారు ఇప్పుడు ఇక్కడికి వస్తారా??" "ఇప్పుడే మరికొన్ని క్షణాలలో వారు ఎప్పుడైనా రావచ్చు. నిన్ననే నన్ను అడిగారు.. 'జాయ వచ్చాడు కలిశావా!?' అని.." మరేదో చెప్పబోతుండగా చటుక్కున చేతులెత్తి అందరికీ నమస్కరించి.. వేగంగా ఎవరో తరుముతున్నట్లు బయటికి వెళ్లిపోయాడు జాయచోడుడు. అయితే ఆయన తొందరతొందరగా వెళ్లిపోతుండటం.. అప్పుడే పల్లకి దిగిన గణపతిదేవుడు చూశాడని జాయచోడునికి తెలియదు. అంతఃపురంలోకి వెళ్లబోతూ ఆ ద్వారాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. ఇప్పుడు ఒక్కటే ద్వారం! మొన్న వచ్చాడు కదా.. అప్పుడు గుర్తించలేదు.. అక్కను చూడాలన్న తొందరలో. అంటే బావగారు రెండు అంతఃపురాలు ఏకం చేశారన్నమాట. గతంలో హరిహరుని మరణవార్త అందినప్పటి సంఘటన గుర్తొచ్చింది. అద్దంకి, పాకనాడు రాజ్యాల మతగొడవల సమయంలో.. "దేవరా తమరికి ప్రత్యేక వార్త" అంటూ అనుమకొండ వార్తాహరుడు లేఖాపత్రాన్ని అందించాడు. 'హరిహరదేవుడు మరణించాడు..' భారంగా కుప్పకూలిపోయాడు. తమ పిల్లలు తమ కళ్లముందే మరణించడం.. హతవిధీ!! పసివాడిగా ఉన్నప్పుడే అతనిపై విషప్రయోగం జరిగినప్పటినుంచీ హరిహరదేవుడు కోలుకోలేదు. ఎప్పుడూ ఏదో అనారోగ్యమే. చివరికి శివసాయుజ్యం పొందాడు. "ఒకడికి మేము కొలిచే మురారి అని, మరొకడికి హరిహరులకు భేదం లేదని మేము నమ్మినట్లు హరిహర దేవుడు అని నామకరణం చేద్దాము.." అన్నాడు గణపతిదేవుడు కొడుకులు పుట్టిననాడు.



### అక్కకు, బావగారికి గర్భశోకం!

ఇద్దరు కళాకారులు తీవ్ర అవమానభారంతో, విషాద హృదయాన్ని రసావిష్కరణ జరిపితే.. ఆ నృత్తం, తదనుగుణమైన దప్పువిన్యాసం ఎలా ఉంటుందో ఆ అర్ధరాత్రి కటికచీకటిలో.. పైన చంద్రుడు, దగ్గరగా కృష్ణమ్మ, ఆవలగా సముద్రుడు మౌనంగా సజలనయనాలతో వీక్షించారు.

## పసిడి ధర మళ్లీ పెరిగింది..!
# హైదరాబాద్‌లో తులం ఎంతంటే..?




బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. రికార్డు స్థాయికి ధరలు చేరగా.. ఇటీవల వరుసగా నాలుగు రోజులు తగ్గుతూ వచ్చి ఊరటనిచ్చాయి. తాజాగా బుధవారం మార్కెట్‌లో ధర మళ్లీ పెరిగింది. రూ.235 పెరిగి తులం ధర రూ.రూ.90,685కి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం ప్యూరిటీ బంగారం 10 గ్రాములకు రూ.235 పెరిగి రూ.90,235కి చేరింది. ఇటీవలి నష్టాల తర్వాత రిటైలర్లు తాజాగా కొనుగోలు చేయడంతో పసిడి ధరలు పెరిగినట్లుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో బలమైన ట్రెండ్ కారణంగా సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. ఇక వెండి ధర రూ.1,500 పెరిగి కిలోకు రూ.1,01,500కి చేరింది. మరో వైపు ప్రపంచ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ 0.16 శాతం పెరిగి ఔన్సుకు 3,024.96 డాలర్లకు చేరింది. పెట్టుబడిదారుల డిమాండ్, సురక్షితమైన పెట్టుబడి గోల్డ్‌కి డిమాండ్, ఈటీఎఫ్‌ల నుంచి బలమైన ఇన్‌ఫ్లో కారణంగా బుధవారం బంగారం స్వల్పంగా పెరిగింది. ఇక ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై కొత్త వాణిజ్య విధానాన్ని ప్రకటించనున్నారు. యూఎస్ సుంకాల నిర్ణయంపై అనిశ్చితి కారణంగా బంగారానికి మద్దతు లభిస్తుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ (కమోడిటీస్) విశ్లేషకులు సౌమిల్ గాంధీ తెలిపారు. సెక్యూరిటీస్, కమోడిటీ అండ్ కరెన్సీ, రీసెర్చ్ అనలిస్ట్-వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ ఈ వారం చివరలో విడుదలకానున్న యూఎస్ జీడీపీ, కోర్ పర్సనల్ కన్స్యూమ్ ఎక్స్‌పెన్షన్ ప్రైస్ ఇండెక్స్‌తో సహా కీలకమైన స్థూల ఆర్థిక డేటా కోసం మార్కెట్‌కు చెందిన వారంతా ఎదురు చూస్తున్నారన్నారు. రష్యా-ఉక్రెయిన్ పరిణామాలు సైతం విస్తృత ధోరణిని ప్రభావితం చేస్తాయని.. డిమాండ్‌ను పెంచుతుందని త్రివేది పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల గోల్డ్ రూ.81,950 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.89,400గా ఉన్నది. ఇక కిలో వెండి ధర రూ.1,11,000గా చేరింది.

## భారత్‌ను వీడేందుకే సంపన్నుల ఆసక్తి..!
# సర్వేలో షాకింగ్ విషయాలు..!



దేశానికి సంపన్నులు పలువురు భారత్‌ను వీడి ఇతర దేశాల్లో నివసించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కనీసం 22శాతం మంది సూపర్ రిచ్ ఇండియన్స్ మెరుగైన జీవన ప్రమాణాలు, సులభమైన వ్యాపార వాతావరణం తదితర కారణాలతో దేశాన్ని వీళ్లాలని కోరుకుంటున్నట్లుగా ఓ సర్వే షాకింగ్ విషయాలు వెల్లడించింది. ఈ సర్వే 150 మంది అల్ట్రా రిచ్ వ్యక్తులు (%ఖఎచీ×%)పై నిర్వహించారు. సర్వే ప్రకారం.. ఆయా సంపన్నులంతా గోల్డెన్ వీసా స్కీమ్‌ని దృష్టిలో పెట్టుకొని.. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూాజు%) లాంటి దేశాల్లో స్థిరపడాలని కోరుకుంటున్నారు. దేశానికి చెందిన ప్రముఖ అసెట్ మేనేజర్ కంపెనీ కొటక్.. ప్రైవేట్ కన్సల్టింగ్ కంపెనీ ఈవైతో కలిసి సర్వే నిర్వహించింది. వాస్తవానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం.. ప్రతి సంవత్సరం 25లక్షల మంది భారతీయులు ఇతర దేశాలకు వలస వెళ్తున్నారు. సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురు అల్ట్రా రిచ్ వ్యక్తుల్లో ఒకరు ప్రస్తుతం వలస వెళ్లే పనిలో కొందరు ఉండగా.. మరికొందరు వలస వెళ్లేందుకు యోచిస్తున్నారని సర్వే ఫలితాలు తెలిపాయి. ఇందులో చాలామంది తమ భారతీయ పౌరసత్వాన్ని నిలుపుకుంటూనే.. తమకు నచ్చిన దేశంలో శాశ్వతంగా నివసించాలని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనశైలిని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మూడింట రెండువంతుల కంటే ఎక్కువ మంది వ్యాపార కార్యకలాపాలు సులభతరం చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వారంతా వలస వెళ్లే నిర్ణయాన్ని 'భవిష్యత్ పెట్టుబడి'గా అభవర్ణించడంతో పాటు తమ పిల్లలకు మంచి ఉన్నత విద్యను అందించాలనే కోరిక కూడా వలసకు ప్రేరేపిస్తుందని సర్వే నివేదిక తెలిపింది. ఈ సందర్భంగా కొటక్ మహీంద్రా బ్యాంక్ చైర్మన్ గౌతమి గవాంకర్ మాట్లాడుతూ వలస వెళ్లే నిర్ణయాన్ని దేశం నుంచి బయటకు వెళ్లే మూలధనంగా చూడొద్దన్నారు. అలాంటి కార్యకలాపాలపై పరిమితులు విధించడం వల్ల ఓ వ్యక్తి తన నివాస స్థలాన్ని మార్చినప్పటికీ.. డబ్బు బయటకు వెళ్లదన్నారు. ప్రస్తుతం భారతీయ పౌరుడుద ఏశం నుంచి సంవత్సరానికి 2.50లక్షల డాలర్లు మాత్రమే తీసుకువెళ్లగలడని.. ప్రవాస భారతీయుడు మాత్రం మిలియన్ డాలర్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. ఇది పెద్ద ఎత్తున మూలధనం తరలింపు లేదని నిర్ధారిస్తుందన్నారు. వ్యవస్థాపకులు, వారి వారసుల కంటే నిపుణులు దేశం విడిచి వెళ్లేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని సర్వే చెబుతున్నది. 36-40 సంవత్సరాలు.. 61 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులు వలస వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారని పేర్కొంది. ఇక 2023 లెక్కల ప్రకారం.. అల్ట్రా రిచ్‌గా జాబితాలో 2.83లక్షల మంది భారతీయులు ఉన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి నికర విలువ రూ.25కోట్ల కంటే ఎక్కువ. వారి మొత్తం సంపద రూ.2.83లక్షల కోట్లుగా అంచనా. సర్వే ప్రకారం.. 2028 నాటికి ఈ సంఖ్య 4.3లక్షలకు పెరుగుతుంది. వారి సంపద రూ.359లక్షల కోట్లకు చేరనున్నది.

## శామ్ సంగ్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం..
# ఏకంగా రూ.5,154 కోట్ల జరిమానా..!




దక్షిణ కొరియాకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ శామ్ సంగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. కంపెనీతో పాటు అధికారులకు 601 మిలియన్ డాలర్ల పన్నులతో పాటు జరిమానా విధించింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.5,154 కోట్లు. టెలికాం పరికరాలకు సంబంధించిన దిగుమతి సుంకాన్ని తప్పించుకునేందుకు అవకతవకలకు పాల్పడిందన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతేడాది భారత్‌లో కంపెనీ సుమారు రూ.8,183 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. భారీ పన్ను, జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. అయితే, శామ్ సంగ్ టాక్స్ ట్రిబ్యునల్ లేదంటే కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉన్నది. శామ్ సంగ్ కంపెనీ నెట్‌వర్క్ విభాగం 'రిమోట్ రేడియో హెడ్' అనే డివైజ్‌తో పాటు పలు టెలికాం పరికరాలను దిగుమతి చేస్తున్నది. ఈ డివైజ్ 4జీ కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ టవర్‌కు కీలకం. ఈ పరికరాలకు 10 నుంచి 20శాతం వరకు సుంకాలు విధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ, దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఆయా పరికరాలను తప్పుగా వర్గీకరించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 నుంచి 2021 మధ్య దక్షిణ కొరియా, వియత్నాం నుంచి 784 మిలియన్ డాలర్ల (రూ.6,717కోట్లు) విలువైన పరికరాలు దిగుమతి చేసుకున్నా.. ఎలాటి పన్ను చెల్లించలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి. కస్టమ్ సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు పత్రాలను సమర్పించిందని ప్రభుత్వ విచారణలో తేలింది. సదరు కంపెనీ వ్యాపార నీతి, పరిశ్రమ ప్రమాణాలను ఉల్లంఘించిందని కస్టమ్స్ కమిషనర్ సోనాల్ బజాజ్ పేర్కొన్నారు. లాభాలను పెంచుకునే ఉద్దేశంతో మాత్రమే శామ్ సంగ్ అవకతవకలకు పాల్పడిందని కస్టమ్స్ అధికారులు పేర్కొంటున్నారు. 2021లో కస్టమ్స్ అధికారులు ముంబయి, గురుగ్రామ్‌లోని శామ్ సంగ్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత కంపెనీకి చెందిన సీనియర్ అధికారులను కస్టమ్స్ విచారించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రాన్సీవర్ కేటగిరిలో ఉందని.. అది కూడా సుంకాలకు లోబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, కంపెనీ మాత్రం వ్యతిరేకించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రాన్సీవర్‌గా పని చేయదని, దాంతో టారిఫ్ మినహాయింపులకు అర్హత, దిగుమతి సుంకాలు విధించరాదని కంపెనీ వాదిస్తున్నది. ఈ క్రమంలోనే కంపెనీకి కేంద్రం ఏడుగురు శామ్ సంగ్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.694 కోట్ల వ్యక్తిగత జరిమానా, మరో రూ.4460కోట్లు కంపెనీకి పన్ను విధించింది.

# వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్టానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరిచింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. మరో వైపు డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 85.78కి చేరింది. దీనికి తోడు వెనిజులా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండడంతో భారత స్టాక్స్‌పై ప్రత్యక్షంగా ప్రభావం పడే అవకాశం ఉన్నది.

## బీజేపీ అనాలోచిత నిర్ణయాలు 1948 నాటి
# కంటే దిగజారిన భారతీయ ఎగుమతులు










అచ్చేదిన్ తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది. స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.6 శాతం నమోదైంది. ఏడున్నర దశాబ్దాల కిందటితో పోల్చిచూస్తే దేశీయ ఎగుమతులు దారుణంగా పతనమవడం గమనార్హం. మరి, 'మేకిన్ ఇండియా ' ఆడంబరం ఏమైనట్టు? 'విశ్వగురు భారత్' ఎందుకిట్ల మారినట్టు? (స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ ) : ఎగుమతులు ఎక్కువగా ఉన్న దేశం ఆర్థికంగా పుష్టిగా ఉంటుందంటారు ఆర్థిక నిపుణులు. ఎగుమతుల విలువ పెరిగితే.. అంతర్జాతీయంగా ఆ దేశానికి పరపతి పెరుగుతుంది. దౌత్య సంబంధాలు బలపడటంతో పాటు విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి. దేశీయంగా కంపెనీల సంఖ్య పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. అయితే, ప్రధాని నరేంద్రమోదీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా వివిధ అంశాల్లో దేశ పరపతి పడిపోతూనే ఉన్నది. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో తాజాగా దేశీయ ఎగుమతుల విలువ చరిత్రలో చూడనటు వంటి స్థాయికి దిగజారింది.

ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతం

కీలక రంగాల్లో ఎగుమతులు అంతకంతకూ పడిపోతున్నాయి. పెట్రోలియం, నేత వస్త్రాలు-దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్స్, రత్నాలు-ఆభరణాలు వంటి కార్మిక శక్తి అధికంగా ఉన్న రంగాలు తీవ్ర నైరాశ్యంలోకి కూరుకుపోయాయి. గత ఫిబ్రవరిలో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 36.9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. నిరుడు ఇదే నెలతో పోలిస్తే ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతంగా రికార్డయ్యింది. ఏడాది వ్యవధిలో దేశీయ వస్తు ఎగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్ల మేర క్షీణించినట్టు తెలుస్తోంది. 1948లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2%గా నమోదవ్వగా.. 2025లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6%గానే రికార్డయ్యింది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశీయ ఎగుమతులతో పోలిస్తే.. బీజేపీ ప్రభుత్వ హయాంలో వస్తు ఎగుమతుల వాటా మరింతగా పతనమైంది.

### మేకిన్ ఇండియా.. జోకిన్ ఇండియా

దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తద్వారా ఎగుమతులను పెంచడానికంటూ 2014 సెప్టెంబర్ 25న 'మేకిన్ ఇండియా' పేరిట బీజేపీ సర్కారు ఓ ఆర్భాటపు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తయారీ రంగంలో ఏటా 12-14 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తామని, 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచి 10 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరగొట్టింది. అయితే, పదేండ్ల అనంతరం 'మేకిన్ ఇండియా' 'జోకిన్ ఇండియా'గా మారినట్టు గణాంకాలను బట్టి అర్థమవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 35,567 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) మూతబడినట్టు ఇటీవల ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం పార్లమెంట్ వేదికగా సమాధానమిచ్చింది. 2019 జూలై నాటికి దేశవ్యాప్తంగా 6.8 లక్షల కంపెనీలు మూతబడ్డట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ ఏడాది పేర్కొనడం తెలిసిందే. దీన్ని బట్టి రోజుకు సగటున దేశవ్యాప్తంగా 300 కంపెనీలు మూతబడుతున్నట్టు కార్మిక హక్కుల కార్యకర్తలు చెప్తున్నారు. మొత్తంగా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మేకిన్ ఇండియా అట్టర్‌ఫ్లాప్‌గా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఎగుమతుల వాటా ఇలా..

1947-48లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2 శాతం

2024-25లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6 శాతం

దేశీయ వస్తు ఎగుమతుల విలువ

2024 ఫిబ్రవరిలో 41.4 బిలియన్ డాలర్లు

2025 ఫిబ్రవరిలో 36.9 బిలియన్ డాలర్లు

ఏడాది వ్యవధిలో పతనం 4.5 బిలియన్ డాలర్లు

ఎగుమతులు పెరిగితే లాభమేంటి?

దేశ పరపతి పెరుగుతుంది.

అంతర్జాతీయంగా ప్రాతినిధ్యం దక్కుతుంది.

విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి.

దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

దౌత్య సంబంధాలు బలపడతాయి.

చిన్న దేశాలే బెటర్

నేత వస్త్రాలకు సంబంధించి బంగ్లాదేశ్, వియత్నాం వంటి చిన్న దేశాలు ఎగుమతుల్లో ఏటా 6 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తుంటే, మన దగ్గర వృద్ధిరేటు ఒక్క శాతం కూడా ఉండట్లేదు. వస్త్ర పరిశ్రమకు కేంద్రం ఆశించిన స్థాయిలో ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని వ్యాపారులు చెప్తున్నారు.

### ఒక్క శాతమూ దాటట్లేదు

పాదరక్షల రంగంలో ప్రపంచ వాణిజ్య విస్తరణ 5 శాతం దాకా ఉన్నది. అయితే, భారత్‌లో ఇది ఒక్క శాతం కూడా మించట్లేదు.

ఆర్థిక వ్యవస్థకు నష్టమే

కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోతే, నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లవచ్చు. అదే జరిగితే, ఆర్థిక వ్యవస్థే అల్లకల్లోలమయ్యే ప్రమాదం ఉంది.

## కరెంటును స్టోర్ చేసుకుని క్యాష్ చేసుకోవచ్చు
# మార్కెట్లోకి కొత్త ప్రొడక్ట్.. ధర ఎంతంటే?



ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ప్యూర్ సరికొత్త రంగంలోకి అడుగుపెట్టింది. ఇళ్లలో, వాణిజ్య ప్రదేశాలలో, గ్రిడ్ స్థాయిలో ఉపయోగించే ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ 'ప్యూర్-పవర్' పేరుతో మార్కెట్‌లోకి తెచ్చింది. ఈ ఉత్పత్తులు విద్యుత్తును నిల్వ చేసి అవసరానికి తగినట్లు వాడుకోడానికి వీలు కల్పిస్తాయి. సాధారణ యూపీఎస్‌లలో ఉండే లెడ్ ఆక్సైడ్ బ్యాటరీలకు బదులుగా అత్యాధునిక లిథియం-అయాన్ బ్యాటరీలను ఉపయోగిస్తాయి. సౌర విద్యుత్తు వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల నుంచి వచ్చే విద్యుత్తును అదనపు పరికరాలు లేకుండా నిల్వ చేయగలవు. ఉదాహరణకు, ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 'ప్యూర్-పవర్: హెూం'ను వాడితే, ఇంటికి కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మవచ్చు. నీతీ ఆయోగ్ సభ్యుడు, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.కె.సారస్వత్ మంగళవారం హైదరాబాద్‌లోని నోవోటెల్‌లో ఈ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ప్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, "దేశమంతటా రానున్న 18 నెలల్లో 300 మంది డీలర్ల ద్వారా 'ప్యూర్-పవర్' ఉత్పత్తులను మార్కెట్ చేయనున్నాము" అని తెలిపారు. ఈ ఉత్పత్తులు యూపీఎస్‌లతో పోలిస్తే ఎన్నో విధాలుగా ప్రత్యేకమైనవని, నానో పీసీఎం మెటీరియల్ ద్వారా భద్రతను పెంచామని చెప్పారు. ప్రస్తుతం రెండు రకాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని, గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే 'ప్యూర్-పవర్: గ్రిడ్'ను వచ్చే ఏడాది లాంచ్ చేస్తామన్నారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లలో వాడేందుకు 'ప్యూర్-పవర్: హెూం' 3 కిలోవోల్ట్ ఆంపియర్ (కేవీఏ), 5 కేవీఏ, 15 కేవీఏ సామర్థ్యాల్లో లభిస్తుందని, ధర రూ.74,999 నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. దుకాణాలు, కార్యాలయాలు, టెలికాం టవర్స్ కోసం 25 కేవీఏ నుంచి 100 కేవీఏ సామర్థ్యం గల 'ప్యూర్-పవర్ కమర్షియల్'ను అందుబాటులోకి తెస్తున్నామని నిశాంత్ చెప్పారు. ఈ ఉత్పత్తులు డీజిల్ జనరేటర్ల అవసరాన్ని తగ్గిస్తాయని తెలిపారు. గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే మూడో ఉత్పత్తి 'ప్యూర్-పవర్: గ్రిడ్' 20 అడుగుల పొడవైన కంటెయినర్‌లో ఇమడగలదని, దీనిలో నాలుగు మెగావాట్ల విద్యుత్తును నిల్వ చేయవచ్చని వివరించారు. సోలార్ పార్కుల్లో దీనిని ఏర్పాటు చేస్తే, విద్యుత్తు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో సరఫరా చేయడానికి వీలవుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ ఉత్పత్తులను బుక్ చేసుకోవచ్చని, నెలాఖరు నుంచి డెలివరీ మొదలవుతుందని తెలిపారు.

### దేశ అభివృద్ధికి కీలకం

2070 నాటికి కర్బన్ ఉద్గారాలను సున్నాస్థాయికి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో విద్యుత్తు వాహనాలతోపాటు 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగపడతాయని నీతీ ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ స్పష్టం చేశారు. 2030 నాటికి వాహనాల్లో 40 శాతం విద్యుత్తుతో నడిచేలా చేయాలని ప్రభుత్వం తీర్మానించిందని, కోటి ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించిందని వివరించారు. అయితే, ప్రస్తుతం దేశంలో విద్యుత్తు వాహనాల సంఖ్య ఇరవై లక్షలకు మించడం లేదని తెలిపారు. విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం గ్రిడ్‌ను వాడితే గ్రిడ్‌పై అధిక భారం పడుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులకు ప్రాధాన్యత ఏర్పడుతోందని అన్నారు. బ్యాటరీల ధరలను తగ్గించేందుకు, మరింత సమర్థవంతమైన వాటిని తయారు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ సంస్థ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వడేరా తదితరులు పాల్గొన్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332